ఎల్బీ స్టేడియంలో హింద్ కేసరి రెజ్లింగ్ పోటీలు ముగింపు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



హింద్ కేసరి 51వ సీనియర్ నేషనల్ ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గ నాయకులు గడ్డం ఆశిష్ కుమార్ యాదవ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు సత్కరించారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రెజ్లింగ్ పోటీల్లో గడ్డం ఆశిష్ కుమార్ యాదవ్ పాల్గొని కుస్తీ పోటీల్లో పాల్గొన్న పహిల్వాన్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మీసాల క్రాంతి, బాల్ ముకుంద్, బొడ్డు సంతోష్ కుమార్, లఖన్, తదితరులు పాల్గొన్నారు.

సంతోష్ నగర్‌లో సివరేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ



న్యూ శాబాజ్‌గూడలోని సంతోష్ నగర్‌లో కార్పొరేటర్ సామల హేమ సివరేజీ పనులను ప్రారంభించారు. ఈ పనులు రూ.6 లక్షలా 50 వేలతో చేపట్టినట్టు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలనీ, త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం కృష్ణ, మేనేజర్ నవ్య, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జాకీర్, సరోజిని, అర్చన, ప్రవళిక, గుప్త, రాజు సాగర్, విజయ్ కిరణ్, బ్రహ్మ చారి, నర్సింగ్ రావు, లక్ష్మి నారాయణ చారి, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయాలకు మహర్దశ

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- గ్రంథాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-ముషీరాబాద్



నగరంలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రంథాలయాలకు మహర్దశ వచ్చిందనీ, గ్రంథాలయాలను అన్ని సౌకర్యాలు, వసతులతో ఎంతో గొప్పగా తీర్చిదిద్దుతున్నట్టు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని రాంనగర్ డివిజన్‌లోని బాకారంలో రూ.కోటి వ్యయంతో చేపట్టనున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను, భోలఖ్ పూర్‌లో రూ.4.32 కోట్ల వ్యయంతో మన బస్తీ-మన బడి కార్యక్రమం కింద చేపట్టనున్న ప్రభుత్వ హై స్కూల్ పునర్నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతో మందికి విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలకు ఎంతో గొప్ప చరిత ఉందనీ, అలాంటి గ్రంథాలయాలు నిరాదరణకు గురి కావడంతో సరైన సౌకర్యాలు, వసతుల్లేక గ్రంథాలయాలకు వచ్చే వారు అనేక ఇబ్బందులు పడేవారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. నగరంలో మొత్తం 82 గ్రంథాలయాలు ఉండగా, వాటిలో శిథిలావస్థలో ఉన్న, అద్దె భవనాల్లో ఉన్న 12 గ్రంథాలయాలకు రూ.8 కోట్ల వ్యయంతో నూతన భవనాల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఇప్పటి వరకు మూడు గ్రంథాలయ భవనాల నిర్మాణ పనులను ప్రారంభించినట్టు చెప్పారు. ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను కూడా ప్రధాన గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. వేలాది రూపాయలు ఖర్చు పెట్టి కోచింగ్ సెంటర్‌లకు వెళ్ళలేని పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల కోరిక మేరకు కొన్ని గ్రంథాలయాల పని సమయాన్ని పెంచినట్టు పేర్కొన్నారు. మిగిలిన గ్రంథాలయాల్లో తాగునీరు, ఫర్నీచర్, విద్యుత్ సౌకర్యం వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు వివిధ గ్రంథాలయాల్లో ఉన్న ఖాళీ ఉద్యోగాలను కూడా త్వరలో భర్తీ చేయనున్నట్టు వివరించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, వసతులు సమకూర్చడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మన బస్తీ-మన బడి కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగానే ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.4.32 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మెన్ ఆయాచితం శ్రీధర్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, డీఈఓ రోహిణి, నగర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ప్రసన్న, కార్యదర్శి పద్మజ, రాంనగర్ కార్పొరేటర్ రవి చారి, బీఆర్ఎస్ నాయకులు ఎం.ఎన్.శ్రీనివాసరావు, ఎడ్ల హరిబాబు యాదవ్, ముఠా జై సింహ, ముచ్చ కుర్తి ప్రభాకర్, రావులపాటి మోజెస్, రాకేష్, శివ ముదిరాజ్, దీన్ దయాల్ రెడ్డి, ఆకుల అరుణ్ కుమార్, కొండ శ్రీధర్ రెడ్డి, ఎయిర్టెల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయాలు ఆధునిక ఆలయాలతో సమానం

అడిక్‌మెట్ : గ్రంథాలయాలు నేటి ఆధునిక ఆలయాలు అని పశు సంవర్ధక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ బండ మైసమ్మ నగర్‌లో నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, నగర డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, స్థానిక కార్పొరేటర్ రచన శ్రీతో కలిసి మంత్రి ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గ్రంథాలయాలు ప్రజలకు విజ్ఞానాన్ని శాస్త్రీయ అనుబంధాన్ని అందిస్తాయన్నారు. ప్రతి వ్యక్తికీ పుస్తక పఠనం చాలా అవసరం అన్నారు. ప్రతి విద్యార్థీ గ్రంథాలయాలకు వెళ్లాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పుస్తక పఠనం నేటి యువతకు ఆదర్శప్రాయం అన్నారు. ప్రతిరోజూ గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలు చదవాలని సూచించారు. ఒక మంచి పుస్తకం సమాజంలో మంచి చెడులు వివరించే మిత్రుని వలె ఉపయోగపడుతుందనీ, అలాంటి పుస్తకాలకు నిలయమైన గ్రంథాలయాలు సమాజ శ్రేయస్సుకు నిలయాలుగా మారాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్లాల శ్యామ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కల్వ గోపి, బీజేపీ నాయకులు వెంకటేష్, డివిజన్ ప్రెసిడెంట్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టి

- నగరానికి నలువైపులా విద్యుత్ ప్లాంట్లు 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జీహెచ్ఎంసీ లక్ష్యం
- ట్రీట్మెంట్ డిస్పోజల్ తరహా వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు
- సంగారెడ్డి జిల్లా ప్యారానగర్‌లో 15 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ నగరంలో రోజువారీగా సేకరిస్తున్న చెత్తతో సంపద సృష్టికి వేగంగా అడుగులు పడుతున్నాయి.. చెత్తను నిల్వ ఉంచకుండా ట్రీట్మెంట్ డిస్పోజల్ తరహాలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ విశేష కృషి చేస్తున్నది. జీహెచ్ఎంసీ పరిధిలో చుట్టు పక్కల నగర పాలక సంస్థల్లో సేకరిస్తున్న వ్యర్థాలను మొత్తాన్నీ నిల్వ ఉంచకుండా డిస్పోజల్ చేసే వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్లాంట్‌ల ద్వారా 100మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది.

7వేల మెట్రిక్ టన్నుల చెత్త

జీహెచ్ఎంసీ, ఇతర నగర పాలక సంస్థల నుంచి సేకరిస్తున్న రోజు వారీ వ్యర్థాలు సుమారు 7000 నుంచి 7500 మెట్రిక్ టన్నులు. సేకరించిన చెత్తను నిల్వ ఉంచకుండా ట్రీట్మెంట్ డిస్పోజల్ చేసే పక్రియకు అధికారులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. తడి చెత్త ద్వారా కంపోస్టు ఎరువుగా మార్చడం, బయోగ్యాస్ తయారు చేయడం, ప్లాస్టిక్ రీసైక్లింగ్, పొడి చెత్తలో కాలే గుణం గల వ్యర్థాలను పోగుచేసి విద్యుత్ తయారీకి వినియోగిస్తారు. దీంతో చెత్త నుంచి సంపద సృష్టించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జవహర్‌నగర్‌లో 19.5 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. దాన్ని 24 మెగావాట్స్‌కు పెంచారు. ఆ తర్వాత మరో 24 మెగావాట్లకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగింది. జవహర్‌నగర్‌లో మొత్తం 48 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ రెడీ అవుతోంది. ఆ పనులు కొనసాగుతున్నాయి. పాత 19.8 మెగావాట్‌ల ప్లాంట్ కోసం రోజుకు సుమారు 1300 టన్నుల నుంచి 1500 టన్నుల వ్యర్థాలు(ఆర్‌డీఎఫ్) ఉపయోగించుకుంటున్నారు. ఇప్పటి వరకు 6.35 లక్షల ఆర్‌డీఎఫ్(రిఫ్యూజ్ డెరివ్డ్ ఫ్యూల్)ను వినియోగించుకుని 225మెగా యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు.

లక్ష్యం 100 మెగావాట్ల విద్యుత్

సేకరించిన చెత్తను వెనువెంటనే నిల్వ ఉంచుకోకుండా మొత్తాన్ని వినియోగించుకోవాలనేది జీహెచ్ఎంసీ ముఖ్య ఉద్దేశం. దుండిగల్‌లో 14.5 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్టింది. అది మార్చి చివర వరకు పూర్తయ్యే అవకాశం ఉంది. ప్లాంట్‌లో ఉత్పత్తి ఆరంభిస్తే మరో 1000 నుంచి 1200 మెట్రిక్ టన్నుల చెత్త అవసరం ఉంటుంది.

సంగారెడ్డి జిల్లా ప్యారానగర్‌లో జీహెచ్ఎంసీ ద్వారా 15 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం మూలంగా ఉత్తర ప్రాంతం నుంచి సేకరించిన చెత్త ప్యారానగర్ తరలించి విద్యుత్ తయారీకి రోజుకు సుమారు 800 నుంచి 1000 టన్నుల ఆర్‌డీఎఫ్‌ని వినియోగించుకోవడం జరుగుతుంది.

బీబీనగర్‌లో 11 మెగావాట్ల వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం పూర్తయింది. ఆ కంపెనీ యాజమాన్యం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో ఆ సంస్థను వేరే సంస్థ ఆధ్వర్యంలో ఆ ప్లాంట్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. అది త్వరలో అందుబాటులోకి రానున్నది. ఈ ప్లాంట్ మూలంగా 800 నుంచి 900 వరకు చెత్తను వినియోగించుకునే వెసులుబాటు ఉంటుంది.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారంలో 12 మెగావాట్ల వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం చేపట్టారు. అయితే 12 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్‌ను 14 మెగావాట్ల కెపాసిటీకి పెంచనున్నారు. అందుకు ప్రభుత్వ అనుమతి కూడా త్వరలో రానున్నది. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు చుట్టూ ఉన్న నగరపాలక సంస్థల్లో జనాభా పెరగడమే కాకుండా దినదినాభివృద్ధి, విస్తరణ జరుగుతున్న క్రమంలో వ్యర్థాలు కూడా పెరిగే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో దానికి తగ్గట్టుగా వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేసి రోజువారీ సేకరించిన చెత్త నిల్వ ఉండకుండా ట్రీట్మెంట్, డిస్పోసల్ ద్వారా మొత్తం చెత్తను వినియోగించాలన్నది ప్రధాన ఉద్దేశం. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల ద్వారా మొత్తం 100.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

విద్యార్థి నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం



నవతెలంగాణ-ఓయూ

విద్యార్థి నాయకుల అరెస్టును నిరసిస్తూ ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట సోమవారం ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్, పీడీఎస్‌యూ (వి) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన ఓయూ సంఘాల నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజస్వామిక దేశం లో ప్రభుత్వ అసమర్థతను, అలసత్వాన్ని ప్రశ్నించే, పోరాడే హక్కు దేశ ప్రజలు, సంఘాల నాయకులకు ఉంటుందన్నారు. ఆ హక్కుతోనే ఎస్ఐ, కానిస్టేబుల్ అర్హత పరీక్షలో జరిగిన అవకతవకల గురించి, అన్యాయం జరిగిన ఎంతో మంది అభ్యర్థుల తరపున పోరాడుతున్న విద్యార్థి నాయకులను రాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అన్నారు. దీన్ని అన్ని విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే ప్రాథమిక హక్కును పోలీసులు, ప్రభుత్వాలు అణచి వేయడం నియంతృత్వ సమాజపు చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్య దేశంలో నియంతృత్వ విధానాలను అమలుపరుస్తున్న ప్రభుత్వమే దీనికి పూర్తి బాధ్యత వహించాలన్నారు. వాళ్ళ అరెస్టును ఖండిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను అరెస్ట్ చేయడం రాష్ట్రంలో దిగజారుతున్న ప్రజాస్వామిక విలువలను తేట తెల్లం చేస్తున్నదన్నారు. అన్ని విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు దీనిపై స్పందించాలన్నారు. ప్రభుత్వం అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలని అన్ని సంఘాలుగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల్, రామాటేంకి శ్రీను, లెనిన్, దిలీప్, పునీత్, లింగస్వామి, భరత్, సురేష్ రథోడ్, పాల్గొన్నారు.



పెన్షనర్ల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ముషీరాబాద్

స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో సంఘం సభ్యులు చూపిస్తున్న చొరవను అభినందించారు. పెన్షనర్ల మెడికల్ బిల్లులను ఏమాత్రం జాతీయం లేకుండా పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి.సుధాకర్, జి.పూర్ణచంద్రరావు, రిటైర్డ్ అడిషనల్ సెక్రెటరీ జూపాక సుభద్ర, తెలంగాణ పెన్షనర్స్ జేఏసీ చైర్మెన్ కె.లక్ష్మయ్య, నాయకులు సూర్యనారాయణ, టి.ప్రభాకర్ రావు, ఎస్.జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సాలర్జంగ్ మ్యూజియంలో రంగోలి పోటీలు

నవతెలంగాణ-ధూల్‌పేట్

సాలర్జంగ్ మ్యూజియంలో అజాది కా అమృత మహెూత్సవ రంగోలి పోటీలను ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్నామని మ్యూజియం కీపర్ డాక్టర్ ఘన్శ్యాం కుసుం తెలిపారు. ఈ పోటీల్లో బాలికలు, మహిళలు పాల్గొనవచ్చు అనీ, ఆసక్తి ఉన్న వారు ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గైడెన్స్ లెక్చరర్ రమణి కుమార్ వాట్సాప్ నంబర్ 8179638626 ను సంప్రదించాలని సూచించారు. వీరిని 3 గ్రూపులుగా నిర్వహిస్తారని తెలిపారు. 8-20 ఏండ్ల వారు పాల్గొనవచ్చు అని తెలిపారు.

పరిశోధన శిక్షణలలో సహకారానికి సిటీ కళాశాల ఈపీటీఆర్‌ఐల మధ్య ఒప్పందం

నవతెలంగాణ-ధూల్‌పేట్



పరిశోధన, శిక్షణ, విద్యార్థి, అధ్యాపకుల సామర్థ్యాల పెంపుదల వంటి విషయాల్లో కలసి పని చేయటానికి అంగీకరిస్తూ, పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధనా సంస్థ (ఇపిటిఆర్ఐ), ప్రభుత్వ సిటీ కళాశాలతో ఒప్పందంపై సంతకం చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం అవసరమైన శిక్షణ, కన్సల్టెన్సీ, అనువర్తిత పరిశోధన సేవలు, న్యాయ సహాయాన్ని అందిస్తున్న ఇపిటిఆర్ఐ, తమ సంస్థలో నిర్వహించిన ఒక సమావేశంలో సంస్థ డైరెక్టర్ జనరల్ ఐఏయస్ వాణి ప్రసాద్, సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాలభాస్కర్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రసాయన, భౌతిక, భూగర్భ, భూగోళ, వృక్ష, జంతుశాస్త్రాలు, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ రంగాల్లో పరిశోధన, విశ్లేషణ తదితర అంశాలపై పరస్పర అవసరాల గుర్తింపు, కళాశాలకు చెందిన అర్హత గల ఆచార్యులతో కలసి వివిధ అంశాలపై చర్చించారు. సంస్థ నిపుణుల పరిశోధన, ఆదాయ భాగస్వామ్య ప్రాతిపదికన పరస్పర ఆసక్తితో కూడిన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సాంకేతిక, శాస్త్రీయ ప్రచురణల మార్పిడి, విద్యార్థుల క్షేత్ర సందర్శన, ఉపన్యాసాలు, ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌లు, సమావేశాలు, వర్క్‌షాప్‌లు నిర్వహణ వంటి అనేక అంశాలపై ఈ రెండు సంస్థలు కలసి పని చేస్తాయి. ఈ పరస్పర సహకారంతో నిర్వహించే కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత, భవిష్యత్ కార్యాచరణకు అవసరమైన అవగాహన పెరుగుతుందని ఇరు సంస్థల అధికారులు అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో సిటీ కళాశాల నుంచి డాక్టర్.కె.పర్వతాలు, డాక్టర్.జె.నీరజ, ఇపిటిఆర్ఐ నుంచి డాక్టర్ శేష శ్రీనివాస్, డాక్టర్ స్వరాజ్, డాక్టర్ సునీల, డాక్టర్ దీప్తి పాల్గొన్నారు.

పట్టుదల, నిరంతర శ్రమతో ఉద్యోగ సాధన



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఉద్యోగ సాధనలో కీలకమైన రెండు దశలు దాటి మూడో దశకు సన్నద్ధమవుతున్న ఉద్యోగార్థులందరూ సమయపాలన, పట్టుదల, నిరంతర శ్రమతో ఉద్యోగం సాధించాలని తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ అలోక్ కుమార్ అన్నారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులకు జరిగిన ప్రాథమిక, భౌతిక పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు సిటీ కళాశాలలో ప్రారంభమైన మెయిన్స్ శిక్షణా కార్యక్రమ ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఒత్తిడికి లోనుకాకుండా సమయ పాలన పాటిస్తూ, బృందంగా ఏర్పడి చదువుకుంటే మంచిదని సూచించారు. రాష్ట్రంలోని ఎంపిక చేసిన కళాశాలల్లో సిటీ కళాశాల చాలా స్ఫూర్తివంతంగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నదనీ, తాము ఎంపిక చేసిన అధ్యాపకులే కాక, నిష్ణాతులైన సిటీ కాలేజీ అధ్యాపకులు కూడా అభ్యర్థులకు తగిన సూచనలు, సలహాలు అందిస్తున్నారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి.బాలభాస్కర్ మాట్లాడుతూ బీసీ స్టడీ సర్కిల్ తమ కాలేజీలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్ లో గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఎస్సై, పీసీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇవ్వటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, 50 మందికి పైగా తమ కళాశాల విద్యార్థులు కూడా అర్హత సాధించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనల నేపథ్యంలో వేలాది రూపాయల విలువైన శిక్షణను ఉచితంగా పొందుతున్న అభ్యర్థులు, ఈ సదవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని కోరారు. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ యాదయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద, మధ్య తరగతి అభ్యర్థులకు ఇది సువర్ణావకాశమనీ, ప్రణాళికాబద్ధంగా చదివి తమ ఆశయాన్ని, తల్లిదండ్రుల ఆశల్ని నెరవేర్చుకోవాలని సూచించారు. స్టడీ సర్కిల్ కో-ఆర్డినేటర్ బాలకృష్ణ సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమంలో సిటీ కాలేజీ కెరీర్ గైడెన్స్ విభాగం కన్వీనర్ డాక్టర్ పద్మ అనూరాధ, డాక్టర్ నీరజ పాల్గొన్నారు.

మంత్రి పువ్వాడకు ఆర్వీ మహేందర్ స్వాగతం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో సోమవారం ఎంజీబీఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై టీఎస్ఆర్టీసీ ప్రయోగాత్మకంగా ప్రారంభించిన జీవా జలం మినరల్ వాటర్ బాటిల్స్ విక్రయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నేత గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్వీ మహేందర్‌కుమార్ మంత్రి అజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ప్రగతి భవన్ ముట్టడి విజయవంతం

నవతెలంగాణ-బంజారాహిల్స్



రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించాలనీ, ఛలో ప్రగతి భవన్ కార్యక్రమం విజయవంతమైందని ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి నాయకులు తెలిపారు. ప్రగతి భవన్‌కు ర్యాలీగా తరలిన నాయకులను నెక్లెస్ రోడ్డులో అరెస్టు చేసి గోషామహల్ స్టేడియంకు సుమారు 210 మందిని అరెస్ట్ చేసి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు కె. ధర్మేంద్ర, నిర్లకంటి శ్రీకాంత్, సత్య ప్రసాద్, అనగంటి వెంకటేష్, జావిద్ సలీంపాషా (వైజేఎస్), రెహ్మాన్, ఉదయ్ (ఏఐఎస్ఎఫ్) నాగరాజు, అశోక్ రెడ్డి, సునీల్ (ఎస్ఎఫ్ఐ), అరుణ్ కుమార్ (విజేఎస్), శ్రీకాంత్(, నిరుద్యోగ జాక్) రాష్ట్ర బాధ్యులు మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వల్ల ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రోజులుగా పోరాటాలు నిర్వహిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థుల పట్ల ఉదాసీనత చూపించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి బాధ్యులను చర్చలకు పిలవాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి సత్వరమే ఉన్నత స్థాయి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల మనోధైర్యం కోల్పోవద్దనీ, పోరాటం చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ఈ శ్రమ్ కార్డులపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ జోన్ రహమత్ నగర్ డివిజన్, వినాయక నగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ శ్రమ్ కార్డ్స్‌పై అవగా హనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ 21 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ప్రమీల పాల్గొని సీఐటీయూ నాయకులతో కలిసి ఈ శ్రమ్ కార్డులపై అవగాహన కల్పించారు. ఈ కార్డు పొందిన ప్రతి కార్మికుడికీ ఏడాదిపాటు సురక్ష బీమా యోజన కింద రూ.2లక్షల బీమాను యాక్సిడెంట్‌లో చనిపోయిన కుటుంబ సభ్యుల నామినీకి అందజేయనున్నట్టు తెలిపారు. అంగవైకల్య బీమా ఉచితంగా కల్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్డును అసంఘటిత రంగంలో పనిచేసే వివిధ రంగాల కార్మికులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్డు పొందడానికి వయస్సు 16-59 ఏండ్ల వారు అర్హులు అని తెలిపారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేని వారు అందరూ ఈ కార్డును తీసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జోన్ కన్వీనర్ జె.స్వామి, నాయకులు బి.బాలయ్య, బి.లక్ష్మణ్, టి. భాగ్యరాజ్ నరసింహ, రాములు, సాయిలు, బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణంపై అధికారుల దాడులు



నవతెలంగాణ ఎఫెక్ట్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రహమత్‌నగర్ డివిజన్, రహమత్‌నగర్‌లోని మద్యం దుకాణంపై అధికారులు నిర్వహించారు. 'మందుబాబులకు అడ్డాగా.. రహమత్‌నగర్ గ్రంథాలయ ఆవరణం' అనే శీర్షితో నవతెలంగాణ దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.వాసుదేవ రావు, సబ్ ఇన్‌స్పెక్టర్ చారి మద్యం దుకాణాన్ని ప్రత్యేక తనిఖీ చేశారు. సెట్టింగ్‌లో రూంలో మాత్రమే మద్యం సేవించుటకు అనుమతి ఇవ్వాలనీ, బహిరంగంగా రోడ్డుపై మద్యం తాగేవారికి మద్యం విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. లైబ్రరీ పరిసరాల్లో వాహనాలు ఆపకుండా చూసుకోవాలని సూచించారు.

మందుబాబుల అరెస్టు

జూబ్లీహిల్స్ లా అండ్ ఆర్డర్ సబ్ ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, నాగరాజు తమ సిబ్బందితో వచ్చి మద్యం దుకాణం ఎదుట మద్యం సేవిస్తున్న వారిని అరెస్ట్ చేసి సుమారు 10 మందిని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. లైబ్రరీ ఆవరణలో వాహనాలు నిల్వకుండా అక్కడ ఎవరూ కూర్చోకుండా పోలీస్ కానిస్టేబుల్‌ను ఉంచుతామని చెప్పారు. అక్కడకు వచ్చిన పోలీస్ అధికారులకు స్థానికులు అనేక మంది మద్యం దుకాణం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫిర్యాదు చేశారు.

గోకరాజు గంగరాజు విద్యాసంస్థల చైర్మెన్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-మేడ్చల్

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గోకరాజు గంగరాజు విద్యాసంస్థల చైర్మెన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ మేకల వెన్నెల రామకృష్ణుడు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గోకరాజు గంగరాజు విద్యాసంస్థల చైర్మెన్ గోకరాజు గంగరాజు 10 సీలింగ్ ఫ్యాన్‌లు, రెండు ల్యాప్‌టాప్‌లు, నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రిని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమార్ యాదవ్, వార్డు సభ్యులు కోరుపత్తి నవనీత రామకృష్ణ, నీరుగంటి రమేష్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కోఆప్షన్ సభ్యులు వడ్ల నాగచారి, కోరుపత్తి రాజశేఖర్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలా పనులను పర్యవేక్షించిన తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ కబీర్‌నగర్‌లో జరుగుతున్న నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సందేహాలు లేవనెత్తగా, ఏఈ రంజిత్‌ని పిలిపించి వాటిని నివృత్తి చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాలా పక్కన నివాసం ఉండేవారు అనుభవిస్తున్న బాధలను గమనించి, నాలా వెడల్పు చేపట్టి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, జోసెఫ్, శ్రీనివాస్‌గౌడ్, వంజరి వెంకటేష్, అబ్బులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం వేగంగా పూర్తిచేయాలి

- **మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**

నవతెలంగాణ-సిటీబ్యూరో

వాహనదారులకు ఎదురవుతున్న పార్కింగ్ సమస్యలను నివారించేందుకు మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం నాంపల్లిలోని హెచ్ఎంఆర్ ఆధ్వర్యంలో అధునాతనంగా నిర్మిస్తున్న పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి పరిశీలించారు. మేయర్ వెంట, డిప్యూటీ కమిషనర్ నాయక్, హెచ్ఎంఆర్ జీఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఈ సాయబురెడ్డి, నోవం సంస్థ ఆపరేషన్ జీఎం బాలప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ ప్రణీత్ సాగర్, ప్రాజెక్టు డిజైన్ ఉమాచంద్ర, ఇంజినీర్ శ్రీరాయి వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ అధునాతన టెక్నాలజీతో మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటుకు పబ్లిక్, ప్రయివేట్ పార్టనర్‌షిప్‌తో ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర ఎకరం స్థలంలో నిర్మిస్తున్న నాంపల్లి పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో ఫైర్‌సేఫ్టీ, 39.06 మీటర్ల ఎత్తుతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్ 15 అంతస్తుల్లో నిర్మాణం చేపట్టనున్నారని, అందులో 10 ఫ్లోర్ పార్కింగ్ కోసం కేటాయిస్తారని, ఇంకా 5 ఫ్లోర్ కమర్షియల్‌గా వినియోగిస్తారని తెలిపారు. కేటాయించిన కమర్షియల్ ఫ్లోర్‌లలో రెండు థియేటర్లు, ఫుడ్‌కోర్ట్ ఏర్పాటు చేస్తామని, పార్కింగ్‌లో ప్రజలకు అన్ని సదుపాయాలతో, అందుబాటులో ఉంటుందన్నారు. ఏప్రిల్ నాటికి పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి పార్కింగ్ కాంప్లెక్స్‌లను మరిన్ని అమీర్‌పేట్, మియాపూర్, శేరిలింగంపల్లి, బంజారాహిల్స్ వంటి రద్దీ ప్రదేశాల్లో కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. హెచ్ఎంఆర్ జీఎం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జర్మన్ టెక్నాలజీతో సెన్సార్ ద్వారా వాహనప్లేట్ ఆధారంగా టర్న్ టేబుల్స్‌లో పార్కింగ్, టర్బో లిఫ్ట్ ద్వారా 250 కార్ పార్కింగ్, 100 టూ వీలర్స్‌కు పార్కింగ్ నోవం ఏజెన్సీ కల్పిస్తుందని అన్నారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో ఇన్ అండ్ అవుట్ లెవల్ (ఐఓఎల్) అద్భుతంగా నిర్మిస్తున్నామని తెలిపారు. 2018 నాటికి రూ.50 కోట్ల అంచనా ఉండగా నేడు రూ.70కోట్లకు చేరిందన్నారు. మహిళలు, వికలాంగులకు లిఫ్ట్ సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో మానవ ప్రమేయం లేకుండా మొత్తం టెక్నాలజీ ఆధారంగా రూపొందించామన్నారు. దీని వలన నాంపల్లిలో ప్రతి యేడు నిర్వహించే ఎగ్జిబిషన్ పార్కింగ్‌కు సౌకర్య వంతంగా ఉంటుందని, పార్కింగ్ ప్లేస్ 34 శాతం కేటాయించారని, మిగతా స్థలం కమర్షియల్‌గా వినియోగిస్తున్నామని తెలిపారు.





ఏస్ఐ, కానిస్టేబుల్‌ల సమస్యలు పరిష్కరించాలి

అక్రమ అరెస్టులు ఆపాలి

విద్యార్థి సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-దుండిగల్

విద్యార్థి సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు పిలుపు మేరకు విద్యార్థి, ఎస్ఐ, కానిస్టేబుల్ సమస్యలపై ప్రగతి భవన్ ముట్టడిలో భాగంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శివకుమార్‌ని ఆదివారం రాత్రి ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. సోమవారం అతనిని పరామర్శించడానికి సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ నిజాంపేట్ మున్సిపల్ అధ్యక్షుడు అషి యాదయ్య, బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

అనంతరం వారు మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయని, అక్రమ అరెస్టులను ఆపాలని తెలిపారు. విద్యార్థులకు చదువు లేకుండా, యువతకు ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారని అన్నారు. ప్రపంచలోనే రెండవ అతి పెద్ద జనాభా కలిగిన దేశంలో వుంటు ఉద్యోగాలు లేకపోవడం విడ్డూరమన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేని కేంద్ర ప్రభుత్వం విదేశాల నుండి ముడి సరుకులను దిగుమతి చేసుకుంటున్నాం, అదే ముడిసరుకు మన దేశంలోనే తయారు చేసుకుంటే దేశం అభివృద్ధి చెందుతుంది, యువతకు ఉద్యోగా అవకాశాలు దొరుకుతాయని, ఆ దిశగా ప్రయత్నాలు చేయకుండా దేశం కుల, మత, జాతుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి యువతను తప్పుదోవ పట్టే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఇప్పటికైన కళ్ళు తెరచి సరైన మార్గం ఎంచుకొని తమ ప్రయాణం కొనసాగించాలని కోరారు.



ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలి

మాజీ ఎమ్మెల్యే బాబుమోహన్

నవతెలంగాణ-కుకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ అవంతినగర్ వాస్తవ్యులు ఏలూరి లక్ష్మి భర్త, ఏలూరి సుబ్బారావు 12వ వర్ధంతి పురస్కరించుకుని, మోతినగర్‌లోని పారిశుధ్య కార్మికులకు బీజేపీ సీనియర్ నాయకులు అందోల్ మాజీ శాసనసభ్యులు బాబు మోహన్‌తో కలిసి, స్థానిక కార్పొరేటర్ మహేందర్ కోడిచెర్ల చేతుల మీదుగా టిఫిన్ బాక్స్‌లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రతి ఒక్కరూ సేవ దృక్పథం అలవరుచుకోవాలని సూచించారు. కోవిడ్ సమయంలో అనేక కార్యక్రమాలు చేశామని, ఇలా మీకు తోచిన సమయాలలో పేద వారికి సేవచేయాలని, లక్ష్మి అమ్మ కోరుకున్నాట్లుగా వారి ఆత్మకి శాంతి చేకూర్చాలని మా అందరి పక్షాన ఆ భగవంతుడుని వేడుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అవంతినగర్ తోట అధ్యక్షులు రాఘవేంద్ర, బీజేపీ నాయకులు ఎర్ర స్వామి, రమేష్ నాయర్, శోభా రాజన్, మల్లేష్ యాదవ్, వెంకట్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పేదల పక్షపాతి 'నవతెలంగాణ దినపత్రిక'





కార్పొరేటర్ బి.విజయ శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజల పక్షపాతి 'అనుదినం జనస్వరం'తో ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ శేఖర్‌గౌడ్ అన్నారు. చింతల్ చంద్రనగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో సోమవారం సీనియర్ రిపోర్టర్ సరస్వతి నరేందర్ రాజుతో కలిసి నవతెలంగాణ 2023 క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ నిరంతరం ప్రజలపక్షాన నిలుస్తున్న నవతెలంగాణ యాజమాన్యాన్ని, డెస్క్ సిబ్బందిని, రిపోర్టర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నవతెలంగాణ దినపత్రికకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తారని తెలిపారు. సంచలన వార్తా కథనాలు రాయడంలో నవతెలంగాణ దినపత్రికకు సాటి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాయక్ వాడి లక్ష్మణ్ గౌడ్, బి.కార్తీక్ గౌడ్, జగదీష్, బాలు నేత, అభిరామ్‌గౌడ్, సతీష్ గట్టోజి, గెల్ల తేజ యాదవ్, సంపత్, నారాయణ, కనకరాజు, సందీప్ పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయ నిధి

సర్పంచ్ నర్మదా గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని, మండల పరిధిలోని రైలాపూర్ గ్రామ సర్పంచ్ మెట్టు నర్మదా గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామానికి చెందిన చింతల ప్రవీణ్‌కు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును రూ.60వేలను లబ్ధిదారునికి గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



షాపూర్‌లో హమాలి కార్మికుల సభ్యత్వ పునరుద్ధరణ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం షాపూర్‌నగర్ హమాలి అడ్డా వద్ద హమాలి కార్మికుల సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాఖ కార్యదర్శి జార్జ్ నాయకత్వం వహించగా, ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి ఉమా మహేష్, కార్యవర్గ సభ్యుడు స్వామి పాల్గొని కార్మికులకు సభ్యత్వ కార్డులను ఇవ్వడం జరిగింది. కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా ఉన్నందుకు చాలా గర్వకారణమని, కార్యకర్తలు ఇప్పటికీ మరణించాక తమ పార్థివదేహంపై ఎర్ర జెండా కప్పాలని కోరుకుంటున్నామని అన్నారు. అలాగే సీపీఐ సభ్యత్వం మామూలుగా అందరికీ ఇచ్చేది కాదని, సీపీఐ పార్టీ సభ్యత్వం పొందాలంటే మొదటగా పార్టీ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని పార్టీ సభ్యులు సిఫార్సు మేరకే సభ్యత్వం ఇస్తామని, కానీ నేడు అనేక రాజకీయ పార్టీలు ఆయా పార్టీల సభ్యత్వం తీసుకుంటే ఇన్సూరెన్స్ లేదా ఇతర పారితోషకాలు ఇస్తామని చెప్పి సభ్యత్వం తీసుకుంటున్నాయని అన్నారు. సీపీఐ సభ్యులు అంటే సమాజంలో కూడా మంచి గుర్తింపు ఇస్తుందని, కావున సమాజంలో మంచి పేరు తెచ్చుకుంటూ పార్టీని బలపేతం చేయాలని పార్టీ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాము, కోశాధికారి నరసింహారెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, సత్తిరెడ్డి, రాములు, భీమేష్, సుంకి రెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

వొకేషనల్ కాలేజ్ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

స్వర్గీయ కే.ఎం.పాండు జ్ఞాపకార్థం రూ.1కోటితో బాదురుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పూర్తి కావస్తున్న 8 గదుల వొకేషనల్ కాలేజ్ భవన నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యవేక్షించారు. ఈ మేరకు ఫిబ్రవరిలో కళాశాల ప్రారంభోత్సవం చేసేలా చర్చించారు. అదేవిధంగా కళాశాలకు సంబంధించిన అన్ని రకాల రెగ్యులర్ పోస్టులు త్వరలోనే మంజూరు చేసేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. వొకేషనల్ కళాశాల ప్రారంభోత్సవం నాటికి కాలేజ్ గ్రౌండ్ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని, టాయిలెట్స్ కూడా పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి



ఏఐటీయూసీ అధ్యక్షులు ఉజ్జిని హరినాథ్‌రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా ఉంటూ హక్కులు సాధించుకోవాలని ఏఐటీయూసీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఉజ్జిని హరినాధరావు, భవన నిర్మాణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సి.హెచ్.సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సీపీఐ కార్యాలయంలో (నల్లమల గిరిప్రసాద్ విజ్ఞాన కేంద్రం) భవన్‌లో భవన నిర్మాణ కార్మికుల సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులు సమస్యల పట్ల సమిష్టి కృషితో ఉంటూ సాధించుకోవాలని వ్యాఖ్యానించారు. అందరూ ఐకమత్యంతో మెలగాలని, ప్రతి నెల అమావాస్యకు పనిబంధు పెట్టాలని, కార్మికులకు సూచించారు. ఇప్పటికీ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలేదని, కార్మికులకు ఈ.ఎస్.ఐ.,పి.ఎఫ్. వంటి రుణ పథకాలను వర్తింపచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కార్మికులందరు కలిసి పక్కా అడ్డాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామేల్, ఓ.రాము, మునలయ్య, ఆరిఫ్, బాలాజీ, యూసుఫ్, రాములు, ఆరోగ్యం, యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1 ADDL.. DISTRICT JUDGE (MACT): AT: KARIMNAGAR

O.P. NO. 284 OF 2021

Between:
Kasanagottu Chandramouli ...Petitioner
AND
Bijili Kanakaiah and others ...Respondents

To,
R.3
Mohd. Abdul Haneef S/o Mohd Abdul Jani, Age: 48 Years, R/o H.No. 20-4-199/1/A, Salibanda, Charminar, Hyderabad, 500065, Occupation: Driver Cum Owner of Maruti Swift Dezire Car Bearing No. TS-12-UA-5208.

WHEREAS the above named petitioner has filed a petition U/s. 166(1) (a) of M.V.Act against you.

Take Notice that the above said **case posted on 02-02-2023 at 10:30 am.** On the above said Court, for your appearance and counter if any. You are hereby directed to appear before the said Court in person or through pleader. In case of making default the petition will be heard and determined in your absence.

// By Order of the Court //

THANUKU SREERAMULU
ADVOCATE, KARIMNAGAR

IN THE COURT OF THE V SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD. TS.
I.A. No.645 of 2018
in
O.S. No.1069 of 2015

Between :-
S. Ravi Kumar ....Petitioner/Plaintiff
and
Smt. Kasturi Venku Bai & others ....Respondents/Defendants

To
1. Kasturi Laxmi D/o Late Raghunath aged about 18 years.
2. Kasturi Gayatri D/o Late K. Raghunath, aged about 15 years, minor Rep, by her natural Mother you No. 1 Kasturi Laxmi D/o Late Raghunath Both R/o H. No.5-4-1110, Road No.4 Subhadra Nagar 8 Vanasthalipuram Hyderabad-TS.
....(RESPONDENT No.2 and 3)

Please take notice that the Potitioner/ Plaintiff has filed the above I.A. No. 645/2018 Under Order 1 Rule 10 & U/S 151 C. P. C. and the said I.A. is posted to 25-01-2023 for your appearance, if you fails to appear before the above Court on 25-1-2023 inperson or through Counsel, at 10-30 A. M. the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT.//
S.W.HYDRI
Advocate
11-4-636/A, 3rd Floor
Flat No.6, Aashi Apts. A.C. Guards, HYD
swhydri@gmail.com, Cell: 9908000020

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MEDCHAL
O.S.No. 794 of 2022

BETWEEN:
Smt.Vani Adluri & anothe ....Plaintiffs
AND
The Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District & others ....Defendants

NOTICE

All Concerned (Defendant No.2)

Please take notice that the above named Plaintiffs have filed the above Suit for Declaration of Legal Heirs of the deceased late Ravinder Adluri. The above matter is posted to 30-01-2023 for objections if any. Any person having any objection in issuance of legal heirs' certificate in favour of the Plaintiffs are hereby directed to appear before the Hon'ble Court on the above said date at 10.30 a.m. either in person or through an Advocate. Failing which, the matter will be decided ex-parte.

(BY COURT ORDER)

Sd/-
C.S.N. RAJU
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFFS,
103, NIRVANA APARTMENTS,
PAVANI ESTATES COMPLEX,
KHAIRATABAD, HYDERABAD.
PHONE: 040 23313927.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT AT: MAHESHWARAM.
O.S.NO. 295 OF 2021

Between:
Sherei Srilatha ....Plaintiff
AND
Aluka Rangamma and others ..Defendants

To
7. SMT SAMALA SHARADHA, W/o. Samala Hanmanth Reddy, D/o. Late Janardhan Reddy, aged about 50 years, Occ: House Wife, R/o.H.No.5-43, Balapur Village and Mandal, Ranga Reddy District. Defendant No.7

Please take notice that the Plaintiffs filed the above suit for Partition and separate possession and to decare the alleged registered sale deed null and void as null and void and not binding against the plaintiff. you are the Defendant No. 3 to 5 in the above suit herein The above case is posted to 25-01-2023 for your appearance. Therefore you hereby informed to appear before the Hon'ble Junior Civil Judge, R.R. District, At. Maheshwaram on 25-01-2023 at 10.30 AM, either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as ex-parte.

(BY ORDER OF THE COURT)
S. MURALI GOUD,
M.B.A., LL.B.
ADVOCATE
Cell No. 9948872977
H.No. 6-54,Kandukur X road village, Kandukur Mandal,Ranga Reddy Dist.-

---

IN THE COURT OF THE HON'BLE IX ADDL METROPOLITAN MAGISTRATE CUM II ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT MEDCHAL
O.S No. 924 of 2022

Between
Smt K.Mamatha & others ......Plaintiffs
AND
D Solomon & another ....Defendants

NOTICE

To
Whom so ever it may concerned ....Defendant No 2

Please take notice that the above named Plaintiffs filed a suit for declaration of their status with the deceased Smt B Suryavathi @ k.Suryavathi & K. Sambasiva Rao S/o late K Prasad and Declaration of Title and Perpetual Injunction in respect of the all that appurtenant land house bearing No 4-191 on Plot No. 1230, admeasuring 60 Sq Yards or 50 16 Sq Meters situated at Suraram colony Suraram village, Qutubullapur Mandal,Medchal Malkajgiri District against Mr D Solomon and to whosoever it may concerned and the above said suit is posted on 07-02-2023 at 10 30 AM for appearance and answers if any Therefore, I, hereby requested you to appear in the above said suit proceedings in OS.No 924 of 2022 either in person or through an advocate on 07-02-2023 at 10 30 AM before the above Hon'ble Court, otherwise the matter will be decided in your absence as per law

// BY ORDER OF HON'BLE COURT //
PUSHADAPU SUBBA RAO
ADVOCATE
R/o.H.No 5-270/02 CHANDRA NAGAR,
CHINTAL,HYDERABAD 500 054
Ph: 9440346561
Counsel to the plaintiffs

PUBLIC NOTICE

The General public are hereby informed that **Smt. EDULAMUDI CHANDRA D/o. Sri. B.CHINNA SWAMY, W/o. E. PETER PAUL,** aged about 40 years, Occ: House Wife, R/o.H. No. 6-246, Anand Nagar, Near church, Suraram Colony, Suraram, Quthbullapur Mandal,Medchal -Malkajgiri District, Telangana State, has approached the Maredpally Branch,Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person's having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. EDULAMUDI CHANDRA** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Residential House Bearing No. 06-246 (PTIN No. 1150203080), admeasuring 60 Sq. yds, or equivalent to 50.16 Sq. mts, with plinth area of 324 Sft, of ACC, in survey No.108, covered under Block No. 6 and Ward No. 01, Situated at Anand Nagar, Suraram Colony, Suraram Village, Quthbullapur Mandal, Under GHMC Limits, Medchal-Malkajgiri District, Telangana State and bounded by: NORTH: House No. 06-226/3, SOUTH: 15 Wide Road, EAST: House No. 06-245, WEST: House No. 06-245/1.

P.SRINIVASA RAO
Advocate
Flat No. A-14, Ground Floor,
Srinivasa Heights Apts, Uppal
Hyderabad-39.Cell: 9346666438

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO.4862 OF 2022

Between:-
Munipally Lakshmi Kumar & Another ... Plaintiffs
AND
1. The Tahsildar/ Mandal Revenue Office, Khairtabad, Hyderabad.
2. All Concerned ...Defendants

To,
All Concerned

Please take notice that the above O.S.No.4862 of 2022 filed by the Plaintiffs to declare them as a Legal Heir of deceased Late Munipally Prabhakar, for the purpose of legal status against the defendants. Before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, at Hyderabad. The same is posted on 18-01-2023 at 10.30 AM for your appearance. Be present on the above date and time, when the case will be taken up for consideration. You can appear in person or through your Advocate, failing which the matter will be heard and decided as per the Law and Rules.

//BY ORDER OF THE COURT//
Sd/-
DINESH JAISWAL
Advocate,
Off: 14-7-208, Chudi Bazar, Begum Bazar, Hyderabad -12,
Cell : 9948087688

IN THE COURT OF SENIOR CIVIL JUDGE CHEVELLA, R.R.DISTRICT AT: CHEVELLA
O.S.NO. 79 OF 2016

Between:
Smt. Barlapally Chandrakala ---PLAINTIFF
Vs
Enagu Ananth Reddy and others --- DEFENDANTs

To,
(D-6) - E. Sambaiah, S/o Laxmi Narsaiah, aged about 60 years,Occ:Business, R/o H.No.6-1-139, Plot No.101, Padmarao Nagar,Secunderabad,
Sir,

Please take Summons that the above named Plaintiff has instituted a civil suit against you and others for Partition and Separate Possession in respect of plaint schedule-A described property bearing Sy.No.25 Adm. Ac.11-10 guntas and Sy.No.79/A Adm. Ac.3-21 guntas situated at Gaddimalkapur village, Kondapur Mandal, Schedule-B described property bearing Sy.No.119/A Adm. Ac.10-01 guntas situated at Guntapally village, Kondapur Mandal and Schedule-C described property bearing Sy.No.1076/A Adm. Ac.3-24 guntas situated at Dhobipet village, Shankarpally Mandal, R.R.District. In the above suit, you are arrayed as Defendant No.6 and the above case is posted on 18-1-2023 for your appearance. Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at 10.30 A.M. on 18-1-2023. Otherwise the matter will be decided in your exparte.

(BY ORDER OF THE COURT)
K. Sanjeeva Reddy
Advocate.
COUNSEL FOR PLAINTIFF
Ph: 98495 23948
H.No.7-2-320/P, Padma Sri Hills, Bandlaguda Jagir village, Bandlaguda Jagir Muncipal Corporation, R.R.Dist.

నవతెలంగాణ 3
ఎల్బీనగర్
మంగళవారం 10 జనవరి 2023

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

● కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్



నవతెలంగాణ-మీర్‌పేట్
మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36వ డివిజన్ పరిధిలోని చాలా కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్త అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పైపులైన్ నిర్మాణానికి, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు.

కాలనీ సంక్షేమానికి పాటుపడుతా: మల్లేష్



నవతెలంగాణ-బోడుప్పల్
కాలనీ సంక్షేమ సంఘాలతోనే కాలనీలు అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతాయని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్ ప్రధాన కార్యదర్శి మరాఠి మల్లేష్ అన్నారు. ఆదివారం జరిగిన కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో కాలనీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా మరాఠి మల్లేష్ ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ దేవేందర్ నగర్ కాలనీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. కాలనీలో ఉన్న సీసీ రోడ్డు, డ్రయినేజీ, వీధిదీపాలు, విద్యుత్, తాగునీటి, ఆకతాయిల సమస్యలను పరిష్కరించడానికి స్థానిక అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు సాగుతానని చెప్పారు.

పిల్లల పోషణ అందరి బాధ్యత

● డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణయ్య, మారుతీ దివాకర్





నవతెలంగాణ-ఎల్బీనగర్
పిల్లల పోషణ మన అందరి బాధ్యత అని సరూర్‌నగర్ డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో కార్పొరేటర్స్, అధికారులతో పోషణ అభియాన్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బేటీ బచావో, బేటీ పడావో, పిల్లల పోషణ అందరి బాధ్యత అన్నారు. పిల్లలను పాఠశాలకు పంపుతూ మంచి ఆహారాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులు పొందాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్లు బద్దం ప్రేమ్ కుమార్ రెడ్డి, రాధ ధీరజ్ రెడ్డి. ఎమ్మార్వో, ఎంఈఓ, మెడికల్ ఆఫీసర్, ప్రాజెక్ట్ సూపర్‌వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదివిద్దాం

ఆడపిల్లలను పుట్టనిద్దాం, చదవనిద్దామని హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్ అన్నారు. సోమవారం హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో పోషణ అభియాన్ సమావేశం జరిగింది. పిల్లలకు సంబంధించిన పోషణ, సంరక్షణ అంశాలపై చర్చించారు. పిల్లలను పాఠశాలకు పంపుతూ మంచి ఆహారాన్ని అందించాలని కోరారు. ఆడ పిల్లలపైనే సమాజం ఆధారపడి ఉందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, అరుణ సురేందర్, నవజీవన్‌రెడ్డి, ఎంఈఓ, మెడికల్ ఆఫీసర్, సీడీపీ, హయత్ నగర్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్లు, అధికారులు పాల్గొన్నారు.

పోకిరీలకు సింహస్వప్నం షీ టీమ్స్

● మహిళలకు పూర్తి భరోసా
● త్వరలో 'ఆమె కోసం ఆమె' ప్రారంభం
● విద్యా సంస్థల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలు
● ప్రతి కళాశాల నుంచి చురుకైన విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-సిటీబ్యూరో/హయత్‌నగర్
పోకిరీలకు సింహస్వప్నంగా రాచకొండ షీ టీమ్స్ నిలిచాయి. మహిళలకు పూర్తి భరోసాను కల్పిస్తున్నాయి. మహిళలు, యువతులను వేధించే ఆకతాయిల ఆగడాలను అరికడుతున్నాయి. రాచకొండ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన డీఎస్ చౌహాన్ మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. డీసీపీ సన్‌ప్రీత్‌సింగ్, షీటీమ్స్ డీసీపీ సలీమాతోపాటు ఏసీపీలు వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిలను షీటీమ్స్ పనితీరుపై సీపీ అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీపీ చర్చించారు. టీమ్‌లో దాదాపు 300 మందికిపైగా మహిళా కానిస్టేబుళ్లు పనిచేస్తున్నారని అధికారులు సీపీ దృష్టికి తీసుకెళ్లారు. బాలికల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. గత మూడు రోజుల నుంచి షీ టీం ప్రత్యేక డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి 50 మంది ఈవ్ టీజర్లను పట్టుకున్న తీరును సీపీకి వివరించారు. ఈ ఏడాది 2023 సంవత్సరానికిగాను మహిళలు, బాలికల భద్రత కోసం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నారు. 7వ తరగతి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు అన్ని విద్యా సంస్థల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ప్రత్యేకంగా కళాశాల విద్యార్థుల కోసం 'ఆమె కోసం ఆమె' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఇందుకుగాను ప్రతీ కళాశాల నుంచి ఒకరు లేదా ఇద్దరు చురుకైన విద్యార్థినులను గుర్తించి, వారికి 'ఆమె కోసం ఆమె' అని నామకరణ చేయనున్నారు. ముఖ్యంగా షీ టీమ్స్ పనితీరు, వారు చేస్తున్న కార్యక్రమాలలో అమ్మాయిలకు శిక్షణ ఇవ్వనున్నారు.

కఠినంగా వ్యవహరించాలి

ఆకతాయిలు, పోకిరీల పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులకు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ ఆదేశించారు. పోకిరీల వేధింపుల నుంచి బాలికలను, మహిళలను రక్షించడంతోపాటు పోలీసుల పట్ల వారిలో గౌరవాన్ని, పూర్తి భరోసాను నింపాలన్నారు. రాచకొండ అర్బన్, గ్రామీణ వాతావరణం రెండు కలయికలుండటంతో అన్ని ప్రాంతాల్లో నిరంతరం పెట్రోలింగ్‌తోపాటు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించాలని సూచించారు. సైబర్ స్టాకింగ్‌ను అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అన్ని విద్యాసంస్థలు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలలో పోకిరీలు, సైబర్ నేరాలతోపాటు ఇతర నేరాలపై తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అవసరమైతే భయం లేకుండా పోలీసులను సంప్రదించే విధంగా మహిళలకు విశ్వాసం, నమ్మకాన్ని కల్పించాలన్నారు. అవగాహన కల్పించేందుకు బాలికల వసతి గృహాల యజమానులు కృషి చేయాలన్నారు. మహిళా హాస్టల్స్‌లో ఉంటున్న వారి కోసం (పేయింగ్ గెస్ట్) భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలతోపాటు సెక్యురిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఐదడుగుల కాంపౌండ్ వాల్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఉచిత క్రీడా సామగ్రి పంపిణీ



నవతెలంగాణ-సరూర్‌నగర్
సరూర్‌నగర్ విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త క్రీడాకారులకు ఉచిత క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, గురుకుల పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. పుట్టిన ఊరును, తల్లిదండ్రులు, గురువులను మరవద్దని, మంచి ఆలోచనతో సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు. పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని తెలంగాణ హబ్‌లాగా మారుస్తున్నామన్నారు. మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు ధరించి చేనేత రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీసీ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు వృద్ధులకు వరం

● మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్



నవతెలంగాణ-మీర్‌పేట్
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ నిర్వహిస్తున్న 'కంటి వెలుగు' కార్యక్రమం వృద్ధులకు ఒక వరం లాంటిదన్నారు. ఈనెల 18న ప్రారంభించే కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు అందరు కలిసి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్, డీఈఈ గోపీనాథ్, బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భవ్య రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగర పాలక సంస్థ సిబ్బంది, వైద్య అధికారులు పాల్గొన్నారు.

చేనేతలందరూ రాజకీయ నేతలు కావాలి

● బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ రంగాచారి



నవతెలంగాణ-సరూర్‌నగర్
చేనేతలందరూ రాజకీయ నేతలు కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయ బండి పాండు రంగాచారి పిలుపునిచ్చారు. సోమవారం సరూర్‌నగర్ డివిజన్ ఏఎస్ఆర్ గార్డెన్‌లో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలీ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు కుంట్ల ఆంజనేయులు నేత ఆధ్వర్యంలో అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్‌పీ రంగాచారి హాజరై మాట్లాడారు. దేశంలో బడుగు, బలహీన వర్గాల అంతా సామాజిక, ఆర్థిక, రాజకీయ, అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చేనేతలకు బడ్జెట్‌లో నిధులు అరకొరగా కేటాయించి ఖర్చు పెట్టలేని పరిస్థితి దౌర్భాగ్యం ఉందన్నారు. చేనేతలకు అధిక నిధులు కేటాయించి, ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు బొమ్మ రఘురాం, రావిరాల సంధ్యారాణి, చక్రవర్తి, గోషిక నరసింహ, మిర్యాల సుదర్శన్, నామా లక్ష్మణ్ నేత, ఎల్లయ్య, జక్క నాగయ్య పాల్గొన్నారు.

కష్టపడితే ఉద్యోగం సాధించడం సులువు

● ఉప్పల వెంకటేశ్



నవతెలంగాణ-సరూర్‌నగర్
కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం సులువు అని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. సోమవారం నందు ఆర్మీ అకాడమీ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఈవెంట్ సక్సెస్ మీట్‌కు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందు ఆర్మీ అకాడమీ, ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు నాలుగు నెలలుగా 1,200 మందికి కోచింగ్ ఇచ్చామని తెలిపారు. అందులో 1,015 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతివిద్యార్థి కష్టపడి ఉద్యోగం సాధించాలని, ఆ సాధనలో ఎలాంటి సహాయం కావాలన్న తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈవెంట్స్‌లో క్వాలిఫై అయిన ప్రతి అభ్యర్థికి ఉప్పల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున త్వరలో ఉచితంగా మెయిన్స్‌కి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నందు ఆర్మీ ఫిజికల్ డైరెక్టర్ నందు, విద్యార్థులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ సందర్శన



నవతెలంగాణ-సరూర్‌నగర్
రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ సోమవారం సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం సిబ్బంది విధులు, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. వారు చేసే పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సీతారాం, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల



నవతెలంగాణ-సంతోష్‌నగర్
మలక్‌పేట నియోజకవర్గంలోని వివిధ డివిజన్ పరిధిలో నెలకొన్న డ్రయినేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా డ్రయినేజీ వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడే ప్రసక్తే లేదని తెలిపారు. వివిధ డివిజన్లలో నెలకొన్న సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. అజాంపురా, సైదాబాద్ చార్మినార్, చాదర్ఘాట్, ఓల్డ్ మలక్ పేట డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు సాగుతున్నాయని అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పలు డివిజన్ ప్రాంతాల్లో డ్రయినేజీ, సీసీ రోడ్ల మరమ్మతులు, ఏపుగా చెట్ల కొమ్మలు, విద్యుత్ వైర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు మంచి సర్వీస్ ఇస్తే వాళ్లు మన వెంటనే ఉంటారని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు కార్పొరేటర్లు, సిబ్బంది, అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

● ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్



నవతెలంగాణ-సరూర్‌నగర్
సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి గాలివాటంగా గెలిచిందని, ఆమెకు ప్రచార ఆర్భాటం తప్ప డివిజన్‌ని అభివృద్ధి చేయాలని లేదని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. సోమవారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో ఇటీవల ఆకుల శ్రీవాణి మహేశ్వరంలో పంచిపెట్టిన ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఎర్రగడ్డ హాస్పిటల్‌లో చేర్పిస్తామని హెచ్చరించారు. అభివృద్ధిపై ఏనాడూ కూడా మంత్రి దృష్టికి తీసుకుపోకపోగా రాజకీయ లబ్ధి కోసమే ప్రతిరోజు వీడియోలను రిలీజ్ చేస్తున్నారన్నారు. మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు గొడుగు శ్రీనివాస్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, సాజిద్, కొండ్ర శ్రీనివాస్, జగిని రమేష్ గుప్తా, వెంకటేశ్ గౌడ్, కంచెర్ల శేఖర్, జగన్, దుబ్బాక శేఖర్, శంకర్ నాయక్, మహిళా అధ్యక్షులు ఊర్మిల రెడ్డి, మారం సుజాత రెడ్డి, మాధవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



గౌలిపుర డివిజన్ లాల్‌దర్వాజా ఆర్యవైశ్య సంఘం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు కాసెట్టి పాండు గుప్త, సంఘ సలహాదారుడు శ్రీరామ్ కోటయ్య గుప్త, సంఘ అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్ గుప్త, ప్రధాన కార్యదర్శి సారాబు సంతోష్ గుప్త, కోశాధికారి కొల్కూరి నర్సింహులు గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల్ల బిక్షపతి పాల్గొన్నారు.
-నవతెలంగాణ, సంతోష్‌నగర్

సత్యదేవ్ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షుడిగా మారం జంగయ్య



నవతెలంగాణ-హస్తినాపురం
హస్తినాపురం డివిజన్ సత్యదేవ్ ఎంక్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మారం జంగయ్య 17 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు పోటాపోటీగా జరగగా ఓటు ద్వారా కాలనీవాసులు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా తూర్పు విజయభాస్కర్ రెడ్డి 37 ఓట్ల మెజార్టీతో, కోశాధికారిగా సురభి వేణుగోపాలరావు 27 ఓట్ల మెజార్టీతో పోటీలో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా గెలుపొందిన మారం జంగయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే పోటీతత్వం ఎన్నికల తర్వాత కాలనీ అభివృద్ధి కోసం అందరితో కలిసి కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. తనకు ఓటు వేసి గెలిపించినందుకు కాలనీ సంక్షేమ సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

సంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి ముగ్గులు

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు



నవతెలంగాణ-బడంగ్‌పేట్
భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు వివిధ రకాల ముగ్గులు వేయడం ఎంతో శోభాయమానంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర కారవ్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం బడంగ్‌పేట కార్పొరేషన్ అల్మాస్‌గూడలో జరిగిన రంగవల్లుల పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఇంటిని ఎంత అందంగా తీర్చిదిద్ది ముగ్గులు పెడుతారో సమాజాన్ని కూడా నడిపించే శక్తి సామర్థ్యాలు మహిళలకు సొంతం అని అన్నారు. సంక్రాంతి సంబురం, దేశ ఔన్నత్యం, సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా వివిధ రకాల ముగ్గులు వేసి రంగులు అద్దారని వారి గొప్పతనాన్ని కొనియాడారు. మహిళలు సామాజిక బాధ్యతగా గుర్తించి రాజకీయాల్లోకి వచ్చి పల్లెలు, పట్నాలను బాగు చేయాలని ఆడపడుచులను అభ్యర్థించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మాజీ కన్వీనర్ ధీరజ్ రెడ్డి, కార్పొరేటర్లు రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, నాయకులు గడ్డంపల్లి శశివర్ధన్ రెడ్డి, మఠం శ్రీకాంత్ చారి, సురేష్, శ్రీశ్రీ హోమ్స్ కాలనీ ప్రెసిడెంట్ ఆనందం, మహిళా మోర్చా అధ్యక్షులు మమత ఆనంద్, గోలి లక్ష్మీనారాయణ, పటోళ్ల జయసింహారెడ్డి, నర్మద, రాణి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

● ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ-బోడుప్పల్
అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణిచివేయలేరని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఎంపికలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి గాను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తలపెట్టిన చలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని నిలువరించేందుకు గాను ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థి సంఘ నేతలను, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులను ఎక్కడికక్కడ అప్రజాస్వామికంగా అరెస్టు చేసి నిర్బంధించారని వాపోయారు. పోలీసులను ఉపయోగించి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న సర్కారు ఇప్పటికైనా చేసిన తప్పులు సరిదిద్దుకోని పోలీసు నియమాకాల్లో అవలంబిస్తున్న నూతన విధానాలను మార్చి పాత నిబంధనల ప్రకారం నియమాకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నేతలు ఎండీ అన్వర్ తదితర నాయకులకు మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

అభ్యర్థులకు న్యాయం చేసేదాకా పోరాటం



సంతోష్‌నగర్: ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో ప్రగతిభవన్ కార్యక్రమానికి బయలుదేరిన వందలాది ఏఐఎస్ఎఫ్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చైతన్య యాదవ్, హైదరాబాద్ నగరం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్ మాట్లాడుతూ అరెస్ట్ చేసిన నాయకులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువజన నాయకులను, అభ్యర్థులను అరెస్ట్ చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్య పరిష్కారంలో చూపిస్తే బాగుండేది అని విమర్శించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. 1600/800 పరుగు పందెంలో ఉత్తీర్ణత సాధించిన ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులందరికి మెయిన్స్ పరీక్ష అవకాశం కల్పించాలన్నారు. ప్రిలిమ్స్ ప్రాథమిక మల్టీపుల్ పరీక్షలో తప్పుగా వచ్చిన 7 ప్రశ్నలకు మార్కులు కలపాలని కోరారు. హైకోర్ట్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయని పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జవహర్‌నగర్‌లో వృద్ధుడు అదృశ్యం



నవతెలంగాణ-జవహర్ నగర్

ఇంటి నుంచి బయటకు వెళ్ళిన వృద్ధుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మిగడ్డ పరిధిలోని సాయిలోక్ కాలనీలో 68 ఏండ్ల గోపగోని కేశవులు కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఈ నెల 7న గోపగోని కేశవులు కుమారుడి ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. దాంతో అతని ఆచూకీకోసం చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు అతని కుమారుడు స్వామి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపాల్టీ అభివృద్ధికి నిరంతరం కృషి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



మున్సిపాల్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాల్టీ 20వ వార్డులోని ఎంఎంఆర్ కాలనీలోని సాన్వి బ్లిస్ అపార్ట్మెంట్ వద్ద నూతన డ్రయి నేజీ పనులను చైర్మెన్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కాలనీలపరంగా నాగారం మున్సిపాల్టీ విస్తరించి ఉన్నందున ప్రజలకు అవసరం ఉన్న చోట అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బి. మల్లేష్ యాదవ్, కమిషనర్ శ్రీ వాణి రెడ్డి, కౌన్సిలర్ అన్నంరాజుసుమిత్రా సురేష్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ భూపాల్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య,
- ప్రజావాణిలో 92 విజ్ఞప్తులు స్వీకరణ

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 92 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్యలు జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్‌కు అందజేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఏమాత్రం పెండింగ్‌లో ఉంచకుండా వీలైతే అప్పటికప్పుడే పరిష్కరించాలన్నారు. అలాగే ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను తీర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిల్ సమావేశాలకు అనుమతించాలని టీయూడబ్ల్యూజేఐజేయు ఆధ్వర్యంలో వినతి

మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల సమగ్ర సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు తీసుకుంటానని, మున్సిపల్ కమిషనర్‌లకు తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల రాజు మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాల్టీల సర్వసభ్య సమావేశాలకు మీడియాను అనుమతించడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కౌన్సిల్ సమావేశాల సందర్భంగా మీడియాకు కనీసం ఎజెండా కాపీలను కూడా ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులకు ఖచ్చితంగా పూర్తి సమాచారం తెలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కచ్చితంగా సమాచారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటానన్నారు. ముందస్తుగా ఎజెండా కాపీలు అందించడంతోపాటు కౌన్సిల్ సమావేశంలో జరిగిన చర్చలను రికార్డు రూపంలో కూడా అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే - ఐజేయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి.వెంకట్ రాంరెడ్డి, జిల్లా స్టాఫర్‌లు కృష్ణ, శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్, రవీందర్, బాల్ రెడ్డి, నాగరాజు, సహాయ కార్యదర్శి డి.రాజిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నపాటి గొడవ.. యువకుడు దారుణ హత్య

నవతెలంగాణ-బేగంపేట్



ముగ్గురు యువకుల మధ్య మొదలైన చిన్నపాటి గొడవ ఓ యువకుడి హత్యకు దారితీసింది. ఈ ఘటన సికింద్రాబాద్‌లోని మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ గాస్‌మండికి చెందిన భూక్యా దర్గమ్మ ఒక్కగానొక్క కుమా రుడు భూక్యా శివాజీ (25) ఓ కొరియర్ సంస్థలో కొరియర్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి ఇంటి పక్కన ఉండే వారి పెండ్లికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. అయితే రాత్రి 12 గంటల సమయంలో సైనిక్‌పురికి చెందిన అతని స్నేహితుడు మింటు అలియాస్ డేనియల్‌తో కలిసి శివాజీ ఇంటి సమీపంలో మద్యం సేవించాడు. అదే సమయంలో ఓ గుర్తు తెలియని యువకుడు అటుగా వెళుతుండగా ఎవరు, ఇక్కడేమి చేస్తున్నావంటూ అడ్డగించారు. అలాగే చేయి చేసుకున్నారు. దాంతో ఆ గుర్తు తెలియని యువకుడు తన స్నేహితుడికి ఫోన్ చేసి తన వాహనంలో పెట్రోల్ అయిపోయిందని ఓల్డ్ గాస్మండికి రావాలని కోరాడు. దాంతో మరో యువకుడు కారులో అక్కడికి వచ్చాడు. ఈ క్రమంలో కొద్దిసేపు మరో మారు శివాజీతో గొడవ పడి అతనిపై పువ్వుల కట్ చేసే బ్లేడుతో దాడి చేసి కారులో పరారయ్యాడు. ఈ హఠాత్ పరిణామానికి శివాజీ స్నేహితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం 6.45 నిమిషాలకు స్థానికులు రక్తపు మడుగులో పడిఉన్న శివాజీని చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి చూడగా అప్ప టికే శివాజీ చనిపోయి ఉండటంతో మార్చురీకి తరలిం చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో నిందితులు.. ?

యువకుడిని దారుణంగా హత్య చేసిన నిందితులను పోలీసుల అదుపులోకి తీసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి

- మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్

ప్రతీ ఒక్కరు విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని మేయర్ మేకల కావ్య అన్నారు. కంటి చూపు లేకుంటే ఎంతో బాధాకరమని.. కంటి చూపు భవితకు మలుపు అని చెప్పారు. సోమవారం కార్పొరేషన్‌లోని డ్వాక్రా భవన్‌లో మేయర్ అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు పథకం ప్రవేశపెట్టిందని, అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామ లింగం, డాక్టర్ పద్మావతి, మున్సిపల్ డీఈ బాల మురళి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్పీలు, ఆశావర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో కార్మికశాఖ మంత్రి మాల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మికశాఖ మంత్రి మాల్లారెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం 2023 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సమస్యలపైన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కమిటీ 13 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రజకుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ సానుకూలంగా ఉన్నారని తెలిపారు. మీ సమస్యలన్నీ పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. రజక వృత్తిదారులకు మోడ్రన్ ధోబీఘాట్‌లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రుణాలు అందించే విధంగా తన వంతు కృషి చేస్తాన న్నారు. బీఆర్ఎస్ మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్ చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద రజక వృత్తిదా రులను ఆర్థికంగా ఆదుకోవడానికి తన వంతు కృషి చేస్తానాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సుభద్ర, జ్యోతి ఉపేందర్, గ్రేటర్ హైదరాబాద్ రజక వృత్తిదారుల నాయకులు ఎల్ సురేష్, అస్మాన్ పేట ధోబిఘాట్ అధ్యక్షుడు బాలయ్య, కొండల్, జిల్లా కోశాధికారి సట్టు రవి, మామిడాల ఉమా, లావణ్య, సీహెచ్ విజయ లక్ష్మి, లింగం పాల్గొన్నారు.

గెలుపొందిన మహిళలకు నగదు అందజేత

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



గోధుమకుంటా గ్రామంలోని టీపీఎస్ కృష్ణ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బీఆర్ ఎస్ కీసర మండల ఉపాధ్యక్షుడు వంగేటి పర్వత్ రెడ్డి రూ.5000 నగదును అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. టీపీఎస్ కష్ణ నగర్ కాలనీ వాసులకు తన వంతుగా సహకారం అందజేస్తానన్నారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ పాల్ మార్క్, ఫేస్ 1 ఉపాధ్య క్షుడు రామ్మోహన్ రెడ్డి, ఫేస్ 2 ఉపాధ్యక్షుడు వెంకన్న, ఫేస్ 3 ఉపాధ్యక్షుడు నగేష్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ అవిలయ్య, కోశాధికారి మాధవరెడ్డి, ఆర్గనైజ్ సెక్రెటరీ భారతి, పబ్లిసిటీ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంధులకు అన్నదానం



నవతెలంగాణ-బేగంపేట

సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేయాలని ఉద్దేశంతో బేగంపేటలోని అంధుల పాఠశాలలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్ తన పుట్టినరోజు వేడుకలను జరుపుకుని, అంధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

మారేడ్‌పల్లిలో ప్రభుత్వ భూములను కాపాడండి



- కలెక్టర్‌కు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మారేడ్‌పల్లి మండలంలోని అడ్డగుట్ట సర్వే నెం.74లో ప్రభుత్వ భూముల్లో ఎలాంటి బై నెంబర్లు లేని సర్వే నెంబర్‌కు 74/10వేసి మారేడ్‌పల్లి మండల ఆఫీసు పక్కనే ఉన్న సుమారు 9.24ఎకరాల భూమిని యథేచ్ఛగా చదునుచేసి రేకులు అడ్డం పెట్టుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వీటిని వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ 2009కి ముందు ఈ భూమిలో 50పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే, ఎంపీలు బడ్జెట్ కేటాయించి శంకుస్థాపనలు చేసినా ఈ స్థలం తమదే అంటున్నారన్నారు. ఈ భూకబ్జాలను వెంటనే ఆపాలని, కబ్జాలకు పాల్పడుతున్న వరప్రసాద్, రాజు, జగన్మోహన్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ భూములను ప్రజాప్రయోజనాలకు, పేదల ఇండ్ల స్థలాల కోసం ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ కన్వీనర్ ఎం.అజయ్‌బాబు, నాయకులు ఆర్.మల్లేష్, ఆర్.వీరలక్ష్మి, ఎం.గోపాల్ పాల్గొన్నారు.

టవర్స్ ప్రీ బిడ్ మీటింగ్ విజయవంతం

- స్వగృహ టవర్స్ కొనుగోలుకు ముందుకు వచ్చిన బిల్డర్లు, ఉద్యోగుల సంఘాలు
- పేమెంట్‌ల గడువు పెంచాలని, సింగిల్ టైమ్ రిజిస్ట్రేషన్ ఫెసిలిటీ కల్పించాలని కోరిన బిల్డర్లు, ఉద్యోగులు
- ప్రభుత్వానికి నివేదిస్తామన్న అధికారులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కు సంబంధించిన టవర్లు అమ్మకాల కోసం సోమవారం జరిగిన ప్రీ బిడ్ సమావేశం విజయవంతమైంది. ఈ సమావేశానికి 50 మందికిపైగా బిల్డర్లు, ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ చీఫ్ ఇంజినీర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రీ బిడ్ సమావేశానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సెక్రెటరీ పి.చంద్రయ్య, హెచ్ఎండీఏ ఎస్టేట్ ఆఫీసర్ గంగాధర్, హెచ్ఎండీఏ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ గంగాధర్, ప్లానింగ్ ఆఫీసర్ ప్రభాకర్‌రెడ్డిలతో పాటు గృహ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పోచారం, గాజులరామారం టౌన్‌షిప్‌ల పరిధిలో పూర్తిగా నిర్మాణం కాని రాజీవ్ స్వగృహ టవర్లు ఎక్కడ ఎలా ఉన్నవి అలా అమ్మకాలకు పెట్టిన విషయం తెలిసిందే.

పోచారంలో 9 అంతస్తుల నాలుగు టవర్లు ఉండగా, వాటిల్లో ఒక్కొక్క టవర్‌లో కనీసం 72 నుంచి 198 ఫ్లాట్‌లను నిర్మించుకునే సదుపాయం ఉంది. గాజుల రామారంలో 14 అంతస్తుల ఐదు టవర్లు ఉండగా వాటిల్లో ఒక్కొక్క టవర్‌లో 112 ఫ్లాట్‌లను నిర్మించుకునే సదుపాయం ఉంది. అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న పోచారం, గాజులరామారం స్వగృహ టవర్లను కొనుగోలు చేయడానికి బిల్డర్లు, డెవలపర్లు, పలు ఎంప్లాయిస్ సొసైటీలు ఆసక్తి కనబరిచాయి. సమావేశంలో పాల్గొనవారు కొన్ని సూచనలను చేశారు. ఫైనల్ పేమెంట్స్ గడువు పెంచాలని, సింగిల్ టైమ్ రిజిస్ట్రేషన్ ఫెసిలిటీ కల్పించాలని, జీఎస్టీ భారం లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ అభిప్రాయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని రాజీవ్ స్వగృహ చీఫ్ ఇంజనీర్ ఈశ్వరయ్య వారికి వెల్లడించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

●రిప్రజేంటే వైస్ చైర్మెన్ యూసుఫ్ పటేల్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో ప్రతి రోజూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని జల్‌పల్లి మున్సిపల్ రిప్రజెంట్ వైస్ చైర్మెన్ యూసుఫ్ పటేల్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్‌లోని షాహిన్ నగర్ హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి ఉస్మానియా హోటల్ పక్కన ఉన్న డ్రయినేజీ పూర్తిగా మట్టి చెత్తాచెదారంతో నిండి పోయింది. పలు కాలనీల్లోని డ్రయినేజీలకు సంబంధించిన మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకొన్న యూసుఫ్ పటేల్ జేసీబీ సహాయంతో మట్టిని, చెత్తతో నిండిపోయిన డ్రయినేజీని తొలగింపజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి మున్సిపల్ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించుటకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్ మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ పైపులైన్ నిర్మాణ చేయించి కృష్ణ తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా సీసీ, బీటీ రోడ్లు, డ్రయినేజీలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయటం జరుగతుందన్నారు. రానున్న కాలంలో మరిన్ని నిధులు మంజూరు చేయించి అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు, వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, జి ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాదర్‌గుల్ వార్డు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సబ్బులు, చేతులకు బ్లౌజులు తదితర సరుకులను అందచేశారు. ప్రభుత్వం కార్మిక సమస్యలను పరిష్కారం చేసి వారి అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్



మద్యం కేంద్రానికి, వ్యాపార సముదాయానికి (నీరా కేఫ్) వేదామృతం పేరుని తొలగించాలని బ్రాహ్మణ పరిషత్ చైర్మెన్ కేవీ రమణాచారికి వినతిపత్రం అందజేసిన బ్రాహ్మణ సంఘం సభ్యులు వక్కలంక శ్రీనివాస్. కార్యక్రమంలో బ్రాహ్మణ ప్రతినిధులు, సంఘాల అధ్యక్షులు చింతపల్లి మంగపతిరావు, గాడిచర్ల నాగేశ్వర సిద్ధాంతి, కళ్లెం గిరిప్రసద్ శర్మ, గోగులపాటి కృష్ణమోహన్, రాఘవరావు, ప్రమోద్, జేవీఎల్ఎన్ రావు పాల్గొన్నారు.

-నవతెలంగాణ, సరూర్‌నగర్

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-వనస్థలిపురం

కట్టుకున్న భార్యతో తన చెల్లిని ఇంటికి వెళ్లి డబ్బులు తీసుకుని వస్తానని బయలుదేరిన తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురై వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. వనస్థలిపురం సీఐ కె.సత్యనారాయణ, ఎస్సై రవి తెలిపిన వివరాల ప్రకారం నాగార్జున కాలనీ హస్తినాపురంలో ఎం సుధాకర్ (47) వృత్తిరీత్యా బీఎన్ రెడ్డి నగర్‌లో బార్బర్‌గా పనిచేస్తున్నాడు. భార్య అరుణ, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. తన సంపాదన సరిపోక ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండేవాడు. విద్యానగర్ నల్లకుంటలో ఉంటున్న తన చెల్లెలు నాగమణి ఇంటికి వెళ్లి డబ్బులు తీసుకొస్తానని ఇంటి నుంచి వెళ్లాడు. కానీ ఈ రెండు మూడు రోజులు అయిన ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాలు వెతికి బంధు వర్గాన్ని అడిగి ఫలితం లేకపోవడంతో వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన సుధాకర్ ఎత్తు 5 ఫీట్లు, తెలుపు రంగు, తెలుపు షర్టు నలుపు ఫ్యాంటు, మాట్లాడగలరని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

జాతీయ రహదారిపై వస్తువుల ప్రదర్శన

నవతెలంగాణ-ఎల్బీనగర్



వనస్థలిపురంలో జాతీయ రహదారిపైన షాప్స్ యజమానులు ఇష్టానుసారంగా వస్తువులను ప్రదర్శిస్తూ విక్రయిస్తున్నారు. దీంతో వాహనదారులకు, పాదాచారులకు ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారింది. రోజు ప్రక్కనే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రణ చేస్తూ డ్యూటీలో ఉంటారు. చలాన్‌పై ఉన్న శ్రద్ధ రోడ్‌పై, పుట్‌పాతులపై వస్తువుల ప్రదర్శనను తొలగించడం లేదు. ప్రక్కనే ఉన్న సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వందలాది మంది వస్తుంటారు. వచ్చిన వారు రోడ్డుపై వాహనం నిలిపి దిగడానికి ఇబ్బందిగా ఉంది. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై పెడుతున్న వస్తువులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

సచివాలయనగర్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా: కార్పొరేటర్ లచ్చిరెడ్డి



నవతెలంగాణ-హస్తినాపురం

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ కాలనీ సమస్యలను త్వరలో దశల వారీగా పరిష్కరిస్తామని స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ కార్యవర్గ ప్రతినిధులు కార్పొరేటర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ త్వరలో కాలనీల సమస్యలను దశల వారీగా పరిష్కరించి డివిజన్ అభివృద్ధికి పాటుపడతామని కాలనీవాసులకు ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు కూర్మా రావు, ప్రధాన కార్యదర్శి హనుమంత్ రావు, ఉపాధ్యక్షులు సాంబశివరావు, రవి కుమార్, ట్రెజరర్ గోపాల్ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రెటరీ శ్రీధర్ కుమార్, కల్చరల్ సెక్రటరీ బాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సూర్య నారాయణ, కార్యవర్గ సభ్యులు రవి, ఆంజనేయులు, నర్సింహరెడ్డి, జనార్ధన్ రావు, సీత రామ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 25 మంది పట్టుపడ్డారని వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ ఎల్.బాలు చౌహన్ తెలిపారు. సోమవారం 7 మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ సుజాత డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారికి జరిమానాలకు విధించారు. పట్టుపడ్డ వారిని వద్ద నుంచి రూ.74,500 జరిమానాలు వసూళ్లయ్యానని సీఐ తెలిపారు. అతిగా మద్యం సేవించిన మునుగునూరుకు చెందిన ఎం మహేష్‌కు ఒకరోజు ట్రాఫిక్ సుంకం, రూ.3500 జరిమానా విధించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ చౌహన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారి కుటుంబం రోడ్డు పాలు అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని, దీనికి ప్రతి ఒక్కరూ శిక్షార్హులు అవుతారని తెలియజేశారు.

ధర్మాన్ని నమ్ముకుని ముందుకు సాగుతున్నాం

●జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్ గౌడ్



నవతెలంగాణ-వనస్థలిపురం

జనసేన పార్టీ ధర్మాన్ని నమ్ముకుని ముందుకు సాగుతుందని, పార్టీ సభ్యత్వం రూ.500 కడితే ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇస్తున్న ఏకైక పార్టీ జనసేన అని ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి శంకర్ గౌడ్ అన్నారు. జనసేన పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఆపార్టీ కోఆర్డినేటర్ శిరీష ఆధ్వర్యంలో చింతలకుంట వద్ద జరిగింది. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ మనకు మనంగా ఎదగాలని, పార్టీ పేరు చెప్పుకొని ముందుకు సాగొద్దన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకుని పోవాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ ఎల్బీనగర్ కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ త్వరలోనే ఎల్బీనగర్‌లో బహిరంగ సభను ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో జల చైతన్య యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ల వారీగా పార్టీ భావజాలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం, వీర మహిళ వైస్ చైర్‌పర్సన్ కావ్య, వనస్థలిపురం జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట హనుమంతరావు, సభ్యులు ప్రహల్లాద, సురేష్ రెడ్డి, చైతన్య బ్రహ్మాజీ, కృష్ణారెడ్డి, శీను, గౌతమ్, సురేందర్, శివ, కీర్తి, రాజేష్, వెంకట సాయి, సూరిబాబు పాల్గొన్నారు.

పోలీసుల ఎదుటే రాంగ్ రూట్‌లో..

వాహనాలకు జరిమానాలు వేస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-హయత్‌నగర్



రాంగ్‌రూట్‌లో వెళ్తున్న వాహనాలను, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారిని నివారించేందుకు గాను ట్రాఫిక్ పోలీసులు నిత్యం రోడ్లపై విధులు నిర్వహిస్తున్నారు. కానీ నిరంతరం నో ఎంట్రీ ఉన్నా కూడా పెద్దపెద్ద వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి. అదేవిధంగా రాంగ్ రూట్‌లో వాహనాలకు కేవలం జరిమాన విధించి వదిలేశారు. మోటారు చట్టం ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా వెళ్తున్న వాహనాలకు ఎస్ఐ నుంచి ఆపై స్థాయి అధికారులు మాత్రమే జరిమానాలు వేయాలి. కానీ ముఖ్యంగా ఎల్బీనగర్, వనస్థలిపురం ప్రాంతాల్లో ఉన్న ట్రాఫిక్ పోలీసులు మాత్రం సిబ్బందితో పనిచేపిస్తుండడంతో సదరు సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. చూడాలి మరి ఉన్నతాధికారులు సిబ్బందితో పాటుగా విధుల్లో ఉంటారో లేదో.

అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్న చిల్కానగర్ డివిజన్



నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా ఆదరణ పొందుతూ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతను సోమవారం ఆదర్శనగర్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో రాజకీయాలకు తావులేకుండా, ప్రతి ఒక్కరినీ కలుపుకొని అభివృద్ధి చేసి గ్రేటర్‌లోని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు గ్రేటర్‌లో చిల్కానగర్ డివిజన్లోని హిందూ శ్మశాన వాటిక మోడల్‌గా తీర్చిదిద్ది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్న తను నేరుగా సంప్రదించి సమస్యల పరిష్కారానికి చొరువ చూపాలని తెలిపారు. ప్రజా ఆదరణతో డివిజన్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతానని ఆమె ప్రజలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్, బొల్లం లక్ష్మణ్, వీబీ నరసింహ, కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కి ఎల్లవేళలా రుణపడి ఉంటాం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్‌లో ఎన్నో ఏళ్ల తరబడి తాము ఎదుర్కొంటున్న తీవ్ర ట్రాఫిక్ సమస్యకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక దృష్టి వహించి జీవో ద్వారా రూ.56 కోట్ల నిధులు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌చే మంజూరు చేయించి "ఫోర్ లైన్ స్టీల్ బ్రిడ్జ్" నిర్మాణానికి కృషి చేసినందుకు సోమవారం స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున డివిజన్ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో నిత్యం ట్రాఫిక్‌తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అనేకసార్లు గంటల తరబడి ట్రాఫిక్‌లోనే చిక్కుకొని ఉండేవాళ్లమని, కానీ ఎమ్మెల్యే పట్టుదల, కృషితో ఎన్నో ఏళ్లుగా సతమతమవుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తామంత భవిష్యత్తులో ఎమ్మెల్యే వెంటే నడిచి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌నగర్ కాలనీ పార్టీ ప్రెసిడెంట్ గంగిరెడ్డి, మహిళా నాయకురాలు పద్మజారెడ్డి, శ్రీనివాస్ రాజు, ఇస్మాయిల్, నర్సింగ్‌రావు, భద్రయ్య, నదీం, నర్సింగ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శిగా పోపూరి జగన్ మోహనరావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, రంగారెడ్డినగర్ డివిజన్, ఎ.పీ.హెచ్.బి కాలనీకి చెందిన సీనియర్ బీజేపీ నాయకులు పోపూరి జగన్ మోహనరావు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పార్టీ శ్రేయస్సు కోసం అంకితభావంతో పనిచేస్తున్నందుకు తన సేవలను గుర్తించి, తనకు ఈ బాధ్యతలు అప్పజెప్పారన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకులు నర్సాపూర్ నియోజకవర్గ పాలక్ కూనా శ్రీశైలంగౌడ్‌కు జిల్లా అర్బన్ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనులలో జాప్యం వహించకుండ త్వరితగతిన పూర్తి చేయాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ అన్నారు. డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 18లో నిర్మిస్తున్న సున్నం చెరువు నాలా పనులను ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబీహ గౌసుద్దీన్ మాట్లాడుతూ సున్నం చెరువు నుండి సర్వే నంబర్ 18లో నాలాని ఐదు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, త్వరలోనే నాలా పనులు పూర్తి చెయ్యటం జరుగుతుందన్నారు. ప్రజలకు వచ్చే డ్రైనేజీ సమస్యలు, వర్ష కాలంలో వచ్చే వరదలు నుండి కూడా విముక్తి కలుగుతుందన్నారు. ఈ నాలా నిర్మాణంతో పద్మావతి నగర్, జ్యోతినగర్, అజీజ్‌నగర్ వాసులకు డ్రైనేజీ, వర్షపు నీటి ముంపు నుండి శాశ్వత పరిష్కారం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జావిద్, జ్ఞానేశ్వర్, ఇస్మాయిల్, సయ్యద్ జఫర్, యోగి రాజు పాల్గొన్నారు.



కొద్దిపాటి జాగ్రత్తలతో సరదాగా సంక్రాంతి

సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సంక్రాంతి సెలవులు సందర్భంగా పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా గాలిపటాలు ఎగురవేస్తారు. కొందరు దుకాణదారులు ప్రభుత్వం నిషేధించిన మాంజా, చైనా మాంజా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. దీనివల్ల పిల్లల ప్రాణాలకు, రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులకు, పక్షులకు ప్రమాదాలు జరిగి ఆ దారంతో చేతులు, మెడలు, రెక్కలు కోసుకోవడం చూస్తూనే ఉన్నాం. కావున ఇటువంటి చైనా మంజా ఎవరైనా విక్రయించినచో పోలీసులకు గాని, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వాలని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని సమాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్ తెలిపారు. పోలీసులు కూడా అలాంటి వారిపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని



కోరారు. సెలవులలో విద్యార్థులు గ్రామాలకు వెళ్లిన పుడు చెరువులలో, కుంటలలో, కాలువలలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లి ఈత రానివారు ప్రాణాలు వదులుతున్నారు. కావున ఇతరని వారు నీటిలో దిగకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. మీ ఇంటిలో విలువైన వస్తువులు బంగారం, వెండి, డబ్బులు బ్యాంకులో గాని మీకు సంబంధించిన వారి వద్ద ఉంచడం ద్వారా భద్రంగా ఉంటాయని రవీందర్ ముదిరాజ్ చెప్పారు.

దొంగలు తాళం వేసిన ఇండ్లను రెక్కీ చేస్తూ దొంగలిస్తారని, ఈ అవగాహన సదస్సులు షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో మరియు సూరారం నార్త్ సిటీ స్కూల్లో పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు శివపార్వతి, ఎండి అఖిల్, అరవింద్, నందు, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్‌నగర్ పైప్ లైన్ రోడ్డులో ఫోర్త్ లైన్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.56 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి డివిజన్ ప్రజల తరఫున మంత్రి కేటీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి కేటీఆర్ చిత్రపటానికి పలభిషేకం చేశారు. ఈ సందర్భంగా హేమలత సురేష్‌రెడ్డి మాట్లాడుతూ రూ.56కోట్ల నిధుల సహకారంతో షాపూర్‌నగర్, మెదక్ రోడ్డు నుండి నేషనల్ హైవేకు అనుసంధానం చేస్తూ సుమారు 3.8 కిలోమీటర్ల మేర ఉన్న ఈ ప్రధాన లింకు రోడ్డులో వాహనదారులతోపాటు పరిశ్రమలకు వెళుతున్న భారీ వాహనాల వల్ల ఈ సింగిల్ లైన్ వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. దీని దృష్ట్యా సమస్య శాశ్వత పరిష్కారానికి భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ప్రస్తుతం 60 ఫీట్లు ఉన్న రోడ్డులో 80 ఫీట్లు వెడల్పుగా నాలుగు వరుసలతో స్టీల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. స్ట్రాటజిక్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ ఫేజ్-2 కింద టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే త్వరలో పనులు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ పాలాభిషేక కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, మహిళా అధ్యక్షురాలు మంగ, డివిజన్ మహిళా ప్రధాన కార్యదర్శి పద్మావతి, యూత్ అధ్యక్షుడు జహంగీర్, శీను, బస్తీ ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, వీడీఆర్ కాలనీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, రాము, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో రెండో విడత 'కంటి వెలుగు'

నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ, కమిషనర్ భోగేశ్వర్ హాజరై ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరికీ కంటి సమస్య ఉండకూడదని. కండ్లు సరిగ్గా కనపించక ఇబ్బందులు పడేవారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయాలని, కండ్లు కనిపించటంలేదని ఎవరు బాధపడొద్దు అనే ఉద్దేశ్యంతో సీఎం కంటి వెలుగు కార్యక్రమం శ్రీకారం చుట్టారన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి అద్భుతమైన కార్యక్రమం కంటి వెలుగు అని, వారు పేర్కొన్నారు. తొలి విడుతలో సుమారు ఎనిమిది నెలపాటు తెలంగాణ వ్యాప్తంగా 1.54 కోట్ల మందికి స్క్రీనింగ్ చేసి సుమారు 54లక్షలకు ప్రభుత్వం కండ్లద్దాలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భోగేశ్వర్లు, వైస్ చైర్మెన్ పద్మారావు, పి.హెచ్.సి ఇన్‌చార్జీ బాలరాజు, ఏఈ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు మేలు : మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

సీఎంఆర్ఎఫ్ పేదలకు మేలు అని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు హకింపేటకి చెందిన వజ్జల వరలక్ష్మి అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన లక్ష 25వేల రూపాయల చెక్కును సోమవారం కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహావీర్ నగర్ సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ పరిధిలోని మహవీర్ నగర్ కాలనీలో డ్రైనేజీ మరియు రోడ్డు పనులు పెండింగ్ ఉండటంతో, కాలనీ ప్రజలు స్థానిక కార్పొరేటర్ దొడ్డ వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకునిరాగా, కార్పొరేటర్ మహవీర్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జీ.హెచ్.ఎం.సి అధికారు లతో కలిసి పాదయాత్ర చేసి సమస్య లను స్వయంగా తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ప్రధానకార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, అగ్రవాసు, రాములుగౌడ్, కనికరం విరేష్, మౌలానా, గోరె మియా, రాఘవయ్య, కూర్మయ్య సంపత్, రమేష్, ఆంజనేయులు, నారాయణ, డివిజన్ గౌరవ అధ్యక్షురాలు మధులత, పుట్టం దేవి, రేణుక, సురేఖ, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, సూర్‌వైజర్ శివ తదితరులు ఉన్నారు.

తూంకుంట సమగ్రాభివృద్ధి లక్ష్యం

తూంకుంట మున్సిపల్ చైర్మెన్ రాజేశ్వర్ రావు

నవతెలంగాణ-శామీర్‌పేట



తూంకుంట మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి తమ లక్ష్యమని తూంకుంట మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్‌రావు అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ దేవర్ యాంజల్ 16వ వార్డు మహాలక్ష్మి కాలనీలో 30లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సోమవారం మునిసిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్‌రావు, స్థానిక కౌన్సిలర్ ఇడంబోయిన ఉమా శ్రీనివాస్ ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జైతరాం నాయక్, కౌన్సిలర్లు పి.నర్సింగ్‌గౌడ్, కే.నర్సింగ్‌రావు, దేవరయంజాల్ మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ.యూసఫ్, బాలరాజ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను సవరిస్తూ 4 కోడ్లుగా మార్చిందనీ, దీని మూలంగా కార్మిక వర్గంపై తీవ్ర నిర్బంధాలను తీసుకొస్తుందనీ, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో ఉన్న కోట్లాది మంది కార్మికులకు సామాజిక భద్రత కల్పించే విధంగా అందరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఆరేండ్లుగా ఎలాంటి చర్యలు చేపట్టకపోగా వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న 47 కోట్ల మంది కార్మికుల్లో 5 కోట్ల మందికి మాత్రమే పీఎఫ్ సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. 4.84 కోట్ల మందికి ఈఎస్ఐ సౌకర్యం మాత్రమే ఉందనీ, అందరికి వర్తించే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను సవరించి అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు అన్ని క్యాటగిరీలు, రంగాల వారికి వర్తింపజేయాలని కోరారు. కాంట్రాక్ట్ విధానాన్ని అన్ని రంగాల్లో పెంచి పోషిస్తున్నారనీ, వారికిచ్చే వేతనాలు అతి తక్కువగా ఉన్నాయనీ, సమాన పనికి సమాన వేతన విధానాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా కార్మిక వర్గ ఉద్యమాలపై నిర్బంధాన్ని తీసుకొస్తున్నారన్నారు. షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ క్యాటగిరీల వారందరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను సవరించాలనీ, అసంఘటిత కార్మికులు ఉద్యమిస్తుంటే కనీస వేతనాలు సవరించకపోవటం మానుకుని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, కార్యదర్శులు ఎస్.విలాస్, పల్లా దేవేందర్ రెడ్డి, ఓరుగంటి యాదయ్య, ఎన్.కరుణ కుమారి, బి.వెంకటేశం, ఎండీ.ఇమ్రాన్, కోశాధికారి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



చైతన్యం రగిలించే వారంతా నా మిత్రులే

- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-అంబర్‌పేట

చైతన్యం రగిలించే వారంతా నా మిత్రులే అని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మాసబ్‌ట్యాంక్‌లోని ఖాజా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీసీ కులసంఘాల ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను అశా జీవిని అన్నారు. చైతన్యం చచ్చిపోతే వచ్చేది ఉన్మాదమే అన్నారు. మనం ఆ మాత్రం చైతన్యవంతంగా ఉన్నాం కాబట్టే ఈ మాత్రం గుర్తింపు ఉందన్నారు. ప్రాంతీయ పార్టీలు ఏ కులం చేత, కుటుంబం చేత పెట్టుబడ్డాయో ఆ కుటుంబం, ఆ కులం మాత్రమే రాజ్యం ఏలుతుందన్నారు. తల్లి తెలంగాణ విముక్తి కోసం పార్టీలు, జెండాలు, మతాలను పక్కనపెట్టి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ రాజకీయాలని డబ్బు మయం చేశారని విమర్శించారు. ప్రజల్లో ఉన్నవాడికంటే డబ్బులు ఉన్నవారికే సీట్లు ఇస్తున్నారన్నారు. ఓడగొట్టలానే తపన ప్రజల్లో ఉన్నా మన సంఘటిత శక్తి సరిపోవడం లేదు అనడానికి మునుగోడు ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. రాబోయే రోజుల్లో ఇది పునరావతం కాకుండా చూడాలన్నారు. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాటం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిలువేరు శంకర్, సంగెం సూర్యరావు, తుల ఉమా, శెట్టి ప్రదీప్ కుమార్, గుండ్ల ఆంజనేయులు గౌడ్, తుమూరు శ్రీరాములు, సుధాకర్ యాదవ్, మంగళారపు, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.



రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ హిమాయత్ నగర్ మండలాల రెవెన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని రామ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ పరిధిలోని బాకారంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు చేయాల్సిన పనులను స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఏ విధంగా చేస్తారని ప్రశ్నించారు. పెన్షన్‌దారులకు పెన్షన్ కార్డులను ఎలా అందజేస్తారని ప్రశ్నించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు వారి కార్యకర్తలకే కార్డులను అందజేసి మిగతా వారికి అందించకపోవడంతో పెన్షన్ లబ్దిదారులు పెన్షన్ వస్తుందా రాదా అని అభద్రతా భావానికి గురవుతున్నారని పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెన్షన్ కార్డులను పెడుతున్న రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పీటర్స్ అనోమలీకి సరికొత్త శస్త్రచికిత్స

నవతెలంగాణ-సిటీబ్యూరో



దేశంలో వందలాదిమంది పిల్లలు 'పీటర్స్ అనోమలీ' (పీఏ) అనే జన్యుపరమైన సమస్యతో పుడుతున్నారు. ఇది పుట్టుకలోనే కార్నియా సంబంధిత అపారదర్శకతలకు దారితీసే ఒక అరుదైన, జన్మసిద్ధ రుగ్మత. చికిత్స చేయకపోతే, ఇది పిల్లలకు వారి జీవితమంతా చూపులేకుండా చేస్తుంది. "పీటర్స్ అనోమలి ఉన్న 120 మంది పిల్లలలో సెపా లేదా దాని పునరావత్తాలను మూడు వేర్వేరు అధ్యయనాలు పూర్తి చేసాయి" అని డా.మురళీధర్ రామప్ప, ఎల్వీపిఇఐలోని ఫాకల్టీ ఆఫ్తల్మాలజిస్ట్, చైల్డ్ సైట్ ఇనిస్టిట్యూట్, సెపా ఆవిష్కర్త అన్నారు. "పీటర్స్ అనోమలి కారణంగా ఉన్న ఒక విస్తృత స్పెక్ట్రం ఉన్న పిల్లల్లో పూర్తి-మందంతో కూడిన కార్నియా మార్పిడికి సెపా ఒక సురక్షితమైన, సమర్ధవంతమైన, ఉన్నతమైన శస్త్రచికిత్సా ప్రత్యామ్నాయమని మా దీర్ఘకాల అనుభవం చూపించింది. ప్రపంచవ్యాప్తంగా పీఏ సంబంధిత కార్నియా అంధత్వం ఉన్న వందలాదిమంది పిల్లలకు సెపా ప్రయోజనం చేకూరుస్తుందని ఎల్వీపిఇఐలో మేం విశ్వసిస్తున్నాం' అని తెలిపారు.

సైకాలజిస్టులు మెరుగైన చికిత్సా విధానాన్ని కౌన్సిలింగ్ ద్వారా అందించాలి

తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సమాజంలో వికృత చేష్టలతో మానసికంగా, శారీరకంగా ఎన్నో వ్యాధులకు గురవుతున్న వారిని సైకాలజిస్టులు మెరుగైన చికిత్సా విధానం, కౌన్సిలింగ్ నైపుణ్యం ద్వారా అందించాలని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ సూచించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో కౌన్సిలింగ్ ఫర్ అడిక్షన్ ట్రీట్ మెంట్ వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకాలజిస్టుల అభివృద్ధే లక్ష్యంగా తమ సంఘం కృషి చేస్తుందన్నారు. వ్యక్తులు పలు వ్యసనాల వల్ల ప్రస్తుత సమాజంలో వికృత చేష్టలను కొనసాగిస్తున్నారనీ, దీంతో తమ అందమైన జీవితాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో సెల్ ఫోన్ అధికంగా వాడటం, ఇంటర్నెట్, వీడియో గేమ్స్, అశ్లీల చిత్రాలు, ఆల్కహాల్, సిగరెట్, డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడటం వల్ల మానసికంగా, శారీరకంగా ఎన్నో వ్యాధులకు గురవుతూ సమాజంలో నేరస్తులుగా మిగులుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ట్రస్ట్ డైరెక్టర్ రాజేశ్వరి లూథర్, ఏసీపీ ఎస్.రవీందర్, అసోసియేషన్ నాయకులు అనిత, పద్మ చరణ్, వసుంధర, రాజు ఆచార్య, పున్నం చందర్, జగదీశ్వర్ రావు, బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం

నవతెలంగాణ-బంజారాహిల్స్

చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా తమ సంస్థ లీడ్స్ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహిస్తుందని ఆ సంస్థ సీఈవో సుమిత్ మెహతా అన్నారు. సోమాజిగూడలోని ఓ హోటల్లో 2022 ఫైనల్ పోటీలను నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించగా లిటిల్ చాంప్స్ భాగంలో దార్ల తనిష్క్, ఇంగ్లీష్‌లో భాగంలో జూనియర్ విభాగంలో ఎస్ ముస్కాన్‌సింగ్, సీనియర్ విభాగంలో సునిది సింగ్, సైన్స్ లో ఆయుష్మాన్, సాన్వి, సీనియర్ విభాగంలో మైకేల్, క్విజ్‌లో ప్రణవ్ జగోత, కోడింగ్‌లో నవ్య, హిమవర్ష తదితరులు విజేతగా నిలిచారు. వారిని సన్మానించారు.

కాంగ్రెస్ హబ్సిగూడ డివిజన్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. హబ్సిగూడలో జరిగిన పార్టీ కార్యకర్తల సర్వసభ్య సమావేశంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కాలేరు జైనవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఏ -బ్లాక్‌గా అధ్యక్షుడు మందముల పరమేశ్వర్ రెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా కాలేరు జైనవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాలయ్య బాబు, ఉపాధ్యక్షులుగా గంగాధర్, జి.నర్సింహా, కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శి గా ధర్మేందర్ నాయక్, జాయింట్ సెక్రెటరీగా రామ్ నాయక్, విశాల్, మల్లేశ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీనివాస్ చారి, శామ్, కనవత్ శరత్ నాయక్, సెక్రెటరీగా షబ్బీర్, సంపత్, యాదగిరి, అల్తాఫ్, వెంకటేష్ గుప్తాను ఎన్నుకున్నారు. ఈ జాబితాను పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందకంటి శ్రీధర్, పార్టీ అధిష్టానానికి పంపించనున్నారు. వారి ఆమోదం అనంతరం కమిటీని అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉప్పల్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల కొనుగోలుకు నిధులు కేటాయించడం పట్ల అభ్యంతరం

నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఌ సమావేశంలో మున్సిపల్ కార్మికులను ఒక చోట నుంఎతీ మరొక చోటుకు తరలించడానికి మినీ టిప్పర్లను కొనుగోలు చేయడానికి రూ.30 లక్షలు నిధులు కేటాయించడం పట్ల బీజేపీ కౌన్సిలర్ హంస రాణి కృష్ణగౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో పరిష్కరించాల్సిన చాలా సమస్యలు ఉన్నాయనీ, వాటిని వదిలివేసి వాహనాలు కొనుగోలు చేయడానికి నిధులు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సమస్యల పరిష్కారించే దిశగా ప్రణాళికలు రూపొందించి నిధులు కేటాయించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ డైరెక్టర్‌గా కొండా నాగేశ్వర్



నవతెలంగాణ-ఓయూ

సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ డైరెక్టర్‌గా ఓయూ ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కొండా నాగేశ్వర్ నియామకం అయ్యారు. ఈ మేరకు ఓయూ వీసీ ప్రొ.రవీందర్ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ప్రస్తుతం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ డెరైక్టర్‌గా పని చేస్తున్నారు.

సృజనాత్మక కథలు రావాలి : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజలు సృజనాత్మకతను కోరుకుంటు న్నారనీ, అలాంటి కథలను ప్రత్యేకంగా ఎంపిక చేసుకుని సృజనాత్మకమైన నాయకు డిని సైతం కోరుకుంటున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. భారత అంతర్జాతీయ సిని మాకు హైదరాబాద్ వేదికగా మారాలని ఆయన చెప్పారు. సోమవారం బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కథా రచన పుస్తకాన్ని దర్శకుడు దశరథ్ ప్రముకలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ సృజనాత్మకత నూతనతనాన్ని కోరుకుంటున్న ప్రజలు సృజనాత్మకత ఉన్న సినిమా పాన్ ఇండియా అయినప్పుడు ఇలాంటి సృజనాత్మకత ఉన్న వ్యక్తి పాన్ ఇండియాకు వెళ్లలేడా అని కేటీఆర్ చెప్పారు. దశరత్ రాసిన కథా రచన పుస్తకాన్ని భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించడం అభినందనీ యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక లైబ్రరీలను ఏర్పాటు చేశారు. పుస్తక పఠనంపై విద్యార్థులు సైతం ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారనీ, పూర్తి సౌకర్యాలతో లైబ్రరీలను ప్రత్యేకంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.



ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులను గుర్తించాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

టీఆర్పీఎస్, ఆర్ఎంపీ, పీఎంపీ వైద్య సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డా.వెంకట్ రెడ్డి అధ్యక్షతన 16వ వార్షికోత్సవ- 2023-క్యాలెండర్‌ను మాదాపూర్, పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆవిష్కరించారు. టి.పాండు రంగారెడ్డి, అమీనాపూర్ మున్సిపల్ చైర్మన్, జెవివి.రమేష్, వైద్య సంఘాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.శంకర్ ముదిరాజ్ హాజరై మాట్లాడారు. అందరూ ఒకే అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులను గుర్తించి శిక్షణా తరగతులు ఇచ్చి ఐడీ కార్డు, సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి 10 జిల్లాలా అధ్యక్ష/ కార్యదర్శులు, సుమారు 500 మంది ఆర్ఎంపీ, వైద్య సోదరులు హాజరయ్యారు.



రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తాం

నవతెలంగాణ-అంబర్‌పేట

రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ భావసారూప్యం కలిగిన పార్టీలతో కలిసి పోటీ చేస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కె.బి.శ్రీధర్ అన్నారు. ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ బృందం శంషాబాద్ దగ్గరలోని ముచ్చింతల్ గ్రామంలో సమతామూర్తి విగ్రహాన్ని సందర్శించి అనంతరం చినజీయర్ స్వామిని కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ పంచ సూత్రాలైన 1.మాతృ ప్రేమతో పరిపాలన, 2.ప్రతి మనిషికి విద్య, వైద్యం ఉచితం, 3.భారతదేశ మొత్తం సంపూర్ణ మద్యపాన నిషేధం, 4.మత సామరస్యాన్ని పాటిస్తూ గోవుని జాతీయ ప్రాణిగా ప్రకటించడం, 5.మానవ సేవే మాధవసేవలను ప్రజల్లోకి తీసుకువెళుతామని చినజీయర్ స్వామికి వివరించినట్టు చెప్పారు. స్టాచ్యు ఆఫ్ ఈక్విటీ ప్రజల్లో సమైక్య భావం పెంచే విధంగా స్ఫూర్తినిస్తుందన్నారు. ప్రజలందరూ సందర్శించి స్ఫూర్తిని పొందాలన్నారు. రాజకీయ పార్టీలు నాయకులు సందర్శించి సేవా దృక్పథాన్ని సమైఖ్య భావాన్ని పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ వాసుదేవరావు మాట్లాడుతూ పంచ సూత్రాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ గ్రేటర్ హైదరాబాద్ యూత్ విభాగం అధ్యక్షుడు నవీన్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు అరుణరెడ్డి, అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు జగదీష్, క్యాంప్ ఆఫీస్ సెక్రెటరీ కొండలరావు, సంఘం సేవకురాలు విజయదేవి పాల్గొన్నారు.

'మనబస్తీ-మన బడి' పనులపై సమీక్ష



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గంలో మనబస్తీ-మనబడి పనులు ఎంతవరకు వచ్చాయనే అంశంపై సోమవారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపికైన ఏడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ ఇవో విజయలక్ష్మి, డిప్యూటీ ఐఓఎస్ ఇక్బాల్‌తో పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. స్కీమ్ కింద ఎంపికైన పాఠశాల్లో అన్ని రకాల వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. అందులో భాగంగా పాఠశాలలకు రంగులు వేయడం, బెంచీల ఏర్పాటు, ఉపాధ్యాయులకు కుర్చీలు, బోర్డులు, నీటి వసతి కోసం బోర్ల ఏర్పాటు, టాయిలెట్ల సౌకర్యం వంటి వసతులు కల్పిస్తామని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని ఏడు పాఠశాలలు మనబస్తీ, మనబడికి ఎంపికయ్యాయనీ, వాటిలో ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఒకటి, రెండు పాఠశాలలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా కూడా అన్నాయని వెల్లడించారు. ఎంపికైన పాఠశాల్లో ఇంకా చేపట్టాల్సిన పనులు, కల్పించాల్సిన సౌకర్యాలపై ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. ఎంపికైన పాఠశాలల్లో సౌకర్యాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

సెలబ్రిటీ సీక్రెట్స్, మైరు బిస్ట్రో, రూమ్-9 అండ్ మెడిస్ప గ్రూప్ ఆఫ్ డెర్మల్ సైన్సెస్ ప్రారంభం



నవతెలంగాణ-అంబర్‌పేట

జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 41లో ఈట్, షాప్, అండ్ ట్రీట్ కాన్సెప్ట్‌తో సెలబ్రిటీ సీక్రెట్స్ జర్మన్ మెడ్ -స్పాతో పాటు రూమ్ 9 - పాప్ అప్ మల్టీ-డిజైనర్, మైరు బిస్ట్రో ఆరంభంమైంది. దీన్ని ప్రముఖ సామాజిక వేత్త పింకీ రెడ్డి, ప్రిన్స్ మహేష్ బాబు సోదరి, సినీ నటి, నిర్మాత మంజుల ఘట్టమనేని వంటి ప్రముకులు ప్రారంభించారు. సెలబ్రిటీ సీక్రెట్స్ ఒకే గొడుగులో విభిన్న సేవలతో ఏర్పాటు చేయడం అభినందనీయమని పింకీరెడ్డి అన్నారు. మంజుల మాట్లాడుతూ మరింత అందంగా కనిపించేందుకు అడ్వాన్స్‌డ్ స్కిన్ అండ్ హెయిర్ సేవలు, ఇందుకు తగ్గా డిజైనర్ వస్త్రోత్పత్తుల వేదిక, ఆహార ప్రియుల ఆనందం కోసం క్లాసిక్, గ్లోబల్-ప్రేరేపిత వంటకాలు, పానీయాలు, డెజర్ట్‌లను అందించే బిస్ట్రో వండర్ ఫుల్ కాన్సప్ట్ అన్నారు. సెలబ్రిటీ సీక్రెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా.వెంకట్, డాక్టర్ మాధవి చౌదరి మాట్లాడతూ జర్మన్ సాంకేతిక చికిత్సలతోపాటు మెడికో ఈస్తటిక్ విధానం, సెలబ్రిటీ సీక్రెట్స్ స్టెమ్-సెల్, ఎంజైమ్ థెరపీ వంటి ఆర్గానిక్ పద్ధతిలో చర్మ, జుత్తు చికిత్సలతో పాటు నాన్ ఇన్వాసివ్ టెక్నాలజీలతో సేవలను అదిస్తున్నామని వివరించారు. ఇక వినియోగదారులకు అందుబాటులో పాప్-అప్ మల్టీ-డిజైనర్ వేర్ వన్ స్టాప్ డెస్టినేషన్‌గా.. ఇటు ఔత్సాహిక డిజైనర్లు తమ సృనాత్మకతను ప్రదర్శించే వీలుగా రూమ్ -9, గ్లోబల్-ప్రేరేపిత వంటకాలు అందించే బిస్ట్రో కూడా ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్, విజయవాడ, కాకినాడలతో పాటు కలిగిన తాము మెట్రో నగరాల్లో ఈ తరహా మరిన్ని ప్రారంభించనున్నామని తెలిపారు.

వనస్థలిపురం ప్రభుత్వాస్పత్రి ఆవరణలో అన్నదానం



నవతెలంగాణ-అంబర్‌పేట

రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోవనస్థలిపురం ప్రభుత్వాస్పత్రి ఆవరణలో రోగులు, వారి బంధువులకు సుమారుగా 150 నుంచి 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇలా ప్రతి ఆదివారం గవర్నమెంట్ హాస్పిటల్స్ దగ్గర, జన సమూహం ఉన్నచోట అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామనీ, ఎక్కడైతే ఆకలితో అలమటిస్తారో అలాంటి వారికి మేం ఉన్నాం అని రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెద్ది శంకర్ అన్నారు. అన్నదానం చేయడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం అందించడంలో ఆనందకరం కంటే గొప్పేమీ లేదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నరేందర్, డాక్టర్ జీవీకే చౌదరి హాజరై రెడీ టు సర్వ్ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని చూసి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం చేయడం, రోగులకు వారి బంధువులకు ఆకలి తీర్చడం అంటే చాలా గొప్ప విషయమని సంస్థ సభ్యులకు అభినందించారు. కార్యక్రమంలో వాలంటీర్స్ శివ, సాయినాథ్, సాయి పాల్గొన్నారు.

గుండెపోటుతో ఓయూ ఉద్యోగి మృతి

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ బీ హాస్టల్ మెస్‌లో వెయిటర్‌గా పని చేస్తున్న ఇజ్రాయిల్ నిన్న సాయంత్రం ఇంటి వద్ద గుండెపోటుతో మరణించాడు. అతని మృతికి ఐఎఫ్టియు అనుబంధ ప్రోగ్రెసివ్ కాంట్రాక్ట్ అండ్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ నేతలు సంతాపం తెలిపారు. యూనివర్సిటీ హాస్టల్లో సుమారు 15 ఏండ్లకు పైబడి పని చేస్తున్న ఇజ్రాయిల్ మరణించడం విషాదకరమైనది. ఐఎఫ్టియు సంఘం అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇజ్రాయిల్‌కి కుమార్తె, కొడుకు ఉన్నారు. మాణిక్యేశ్వర్ నగర్‌లో నివాసం ఉంటున్న ఆయన కూతురు ఉస్మానియాలో ఎంబీఏ చదువుతున్నారు. కొడుకు నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్నారు. ఓయూలో 25 ఏండ్లకు పైగా పనిచేస్తున్న ఉద్యోగులను అవుట్సోర్సింగ్‌గా మార్చి యూనివర్సిటీ అన్యాయం చేస్తున్నదనీ, మృతుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేశారు. ప్రోగ్రెస్ కాంట్రాక్ట్ అండ్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ కు పూలమాలవేసి నివాళి అర్పించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం చీఫ్ వార్డెన్ ను డిమాండ్ చేయగా ఇచ్చిన రూ.10వేలను యూనియన్ వారి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు నగర అధ్యక్షులు ఎస్ఎల్ పద్మ, యూనివర్సిటీ బ్రాంచ్ కమిటీ కార్యదర్శి కౌసర్‌బేగ్, లక్ష్మి, అంజద్, ముత్యం, శివ, సుల్తాన్, హుస్సేన్, సమ్మిబాయ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో చనిపోయిన ఇజ్రాయిల్ కుటుంబాన్ని యూనివర్సిటీ యాజమాన్యం ఆదుకోవాలి

హాస్టల్ మెస్‌లో వెయిటర్ గా పనిచేస్తున్న ఇజ్రాయిల్ మరణించారు. అతని మృతికి ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ తెలియజేస్తున్నట్టు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఇజ్రాయిల్ మరణం విషాదకరం అన్నారు. సీఐటీయూ అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఓయూ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ కు పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.మహేందర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, గౌరవ అధ్యక్షులు ఎస్.శ్రీధర్ రావు, నాయకులు డి.మోహన్, అనసూయ, నాగరాణి, నరేష్, శ్రీను, నాగరాజు, శివ, నాగ, లక్ష్మణ్ పాల్గొన్నారు.



'మేరు ఉత్సాహం-2023'

నవతెలంగాణ-అంబర్‌పేట

మేరు ఇంటర్నేషనల్ స్కూల్ తన వార్షిక క్రీడా దినోత్సవమైన మేరు ఉత్సాహం-2023ని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జరుపుకుంది. ఈ ఏడాది ఈవెంట్ లక్ష్యం శారీరకంగా దృఢమైన మేరు కుటుంబాన్ని నిర్మించడం, పాఠశాల విద్యార్థులలో పెంపొందించిన నైపుణ్యాలు, ప్రతిభను ప్రదర్శించడం. ఈ కార్యక్రమానికి గౌరవ అధితులుగా విచ్చేసిన భారత మాజీ క్రికెటర్ ప్రజ్ఞాన్ ఓజా, మేరు ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు మేఘనరావు జూపల్లి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ మేరు ఉత్సాహంతో అథ్లెటిక్ విజయాలు, క్రీడాస్ఫూర్తి, టీమ్ వర్క్, వినోదభరితమైన ఉత్సవాలు సాగాయన్నారు. "ఈ ఈవెంట్‌ను విజయవంతం చేయడానికి తల్లిదండ్రులు కూడా ఈ పోటీల్లో పాల్గొన్నందుకు మేం సంతోషిస్తున్నాం" అని చెప్పారు. అనంతరం జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో గెలుపొందిన మేరు ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులను ముఖ్య అతిథి అభినందించారు. అథ్లెటిక్ ఫీల్డ్, ట్రాక్ ఈవెంట్ల శ్రేణి తర్వాత స్నేహపూర్వక, పోటీ స్ఫూర్తితో పోటీపడే విద్యార్థులతో నిర్వహించారు. అనంతరం పతకాలు, ట్రోఫీలను పంపిణీ చేశారు. విద్యార్థులు ఉత్కంఠభరితమైన బాస్కెట్‌బాల్ కసరత్తులు, జుంబా, ఉల్లాసకరమైన లెజిమ్ ప్రదర్శనతో స్టాండ్లలోని తల్లిదండ్రుల ఆనందోత్సాహాలతో స్టేడియం వాతావరణం ఉత్సవంగా మారింది.



మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్ జిల్లా మేదరి మహేంద్ర సంఘం ముషీరాబాద్ మండల ఎన్నికలను సోమవారం నిర్వహించారు. ఎన్నికల అధికారి సత్యదేవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో మేదరి మహేంద్ర సంఘం ముషీరాబాద్ మండల అధ్యక్షులుగా పుట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఎ.సత్తెయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్.లక్ష్మణ్, కోశాధికారిగా పి.రాజు, ప్రచార కార్యదర్శిగా సి.సాయినాథ్ ఎన్నికయ్యారు.

అంబర్‌పేట కమిటీ ఎన్నిక..

అంబర్‌పేట మండల మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులుగా కె.మురళికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పాతకోటి మహేష్, ఉపాధ్యక్షులుగా కె.వెంకటేష్, కోశాధికారి పిల్లి దుర్గాప్రసాద్, ప్రచార కార్యదర్శిగా వాసం శ్రీనివాస్, సహాయకార్యదర్శిగా వాసం శేఖర్ ఎన్నికయ్యారు.

ఐఓటి రంగం అనేక ఎలక్ట్రానిక్ పరికరాల సృష్టికి కారణం

- ప్రొఫెసర్ సుకుమార్ నంది
- ఐఓటీ ఎకో సిస్టమ్స్ సెక్యూరిటీ ఛాలెంజెస్ అండ్ ఆపర్చునిటీస్ వర్క్ షాప్‌లో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్టీయూ హెచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సైబర్ సెక్యూరిటీ, ఐఐటీ గౌహతి, సిడాక్ సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఐఓటీ ఎకో సిస్టమ్స్ సెక్యూరిటీ ఛాలెంజెస్ అండ్ ఆపర్చునిటీస్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఐటీ గౌహతి ప్రొఫెసర్ జాన్ జోస్ , ప్రొఫెసర్ సుకుమార్ నంది, జేఎన్‌టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా



నర్సింహారెడ్డి, రెక్టార్, ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంబడెడ్ ఐఓటీ సెక్యూరిటీ విభాగంలో అపరిష్కృతంగా ఉన్న వివిధ సమస్యలు, ఆ రంగంలో అందుకో దగిన అవకాశాల గురించి వివరించారు. ప్రొఫెసర్ సుకుమార్ నంది మాట్లాడుతూ ఐఓటీ సెక్యూరిటీ విభాగంలో ఉన్న సమస్యలను, పరిశోధనాంశాలను వివరించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఐఓటి రంగం అనేక ఎలక్ట్రానిక్ పరికరాల సృష్టికి కారణమవుతుందని అన్నారు. వాటి వినియోగంలో తగిన జాగ్రత్తలు పాటించకపోతే సెక్యూరిటీ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఐఓటీ దైనందిన జీవితంలో భాగమైపోయిందని,ఈ విభాగంలో పరిశోధనకు చాలా అవకాశం ఉందని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ మాట్లాడుతూ వర్ధమాన సాంకేతిక అంశాలపై విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిడాక్ డైరెక్టర్ లక్ష్మి ఈశ్వరి, సిడాక్ సీనియర్ డైరెక్టర్ సి.హెచ్.ఎ.ఎస్. మూర్తి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సైబర్ సెక్యూరిటీ, జేఎన్టీయూహెచ్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఆర్.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



రూ. 51 కోట్లతో నాగారం మున్సిపాల్టీ అభివృద్ధి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మూడు సంవత్సరాల కాలంలో నాగారం మున్సిపాల్టీలో సుమారు రూ. 51 కోట్లతో అభివద్ధి పనులు చేపట్టినట్టు మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డుల వారీగా పలు అభివద్ధి పనుల నిమిత్తం రూ. 61 లక్షలు, ముస్లిం గ్రేవ్ యార్డు అభివద్ధికి రూ. 11 లక్షలు, కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణ కోసం రూ.2 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ప్రజల సహకారంతో నాగారం పట్టణాన్ని ఈ మూడేండ్లలో ఎన్నో అభివద్ధి పనులు చేశామన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో నాగారం పట్టణాన్ని అభివద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ వాణిరెడ్డి, వైస్ చైర్మెన్ బి. మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



నృత్యోత్సవ్ కనుల విందు

నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో శ్రీత్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై జాతీయ నృత్యోత్సవ్ నిర్వహించారు ప్రముఖ నాట్య గురువు జ్యోతి కులకర్ణి నేతృత్యం లో ఆమె శిష్యులు ఆరు బృందాలు గా పలు నాట్యఅంశాలు నర్తించరు. విశ్రాంత న్యాయ మూర్తి మధు సూదన్ ముఖ్య అతిధిగా పాల్గోని నర్తకులను సత్కారం చేశారు. నిర్వ్యహకుడు విక్కీ మాస్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు

భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి జీవితం ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం

- ఎంసీపీఐ(యూ) ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్

నవతెలంగాణ ముషీరాబాద్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు భీమిరెడ్డి నర్సింహారెడ్డి జీవితం రాజకీయ, సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం అని ఎంసీపీఐ (యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ అన్నారు. బీఎన్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఎంసీపీఐ (యూ) ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం.. రాజకీయ అంశాలపై బీఎన్ ప్రభావం అనే అంశంపై సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన మద్దికాయల అశోక్ మాట్లాడుతూ దేశ రాజకీయ, సామాజిక అంశాలలో బీఎన్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. విదేశీ సంస్కరణలను ప్రవేశపెట్టిన అనంతరం ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజా వనరులను కొందరికే చెందేలా పాలకులు రాజకీయ వ్యవస్థను మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చేరుకుపల్లి



సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం, బీఎన్ జీవితం వేరు కాదన్నారు. ప్రముఖ ప్రజాకవి జయరాజు మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక స్ఫూర్తి, రాజకీయ దీక్షత కలిగిన నాయకులు మద్దికాయల ఓంకార్, బీఎన్ అని కొనియాడారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగాని రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా బీఎన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.గోవర్ధన్, జేవీ చలపతిరావు, అరుణోదయ విమలక్క ఎంసీపీఐ(యూ) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లపు ఉపేందర్ రెడ్డి, బీఎల్ ఎఫ్ చైర్మన్ నల్లా సూర్య ప్రకాశ్, వనం సుధాకర్, కుంభం సుకన్య తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు. పరిష్కరించాలని బీజేపీ జవహర్‌నగర్ నాయకులు సోమవారం బీజేపీ జవహర్‌నగర్ అధ్యక్షుడు రంగుల శంకర్ ఆధ్వర్యంలో కమిషనర్ రామలింగంను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 59 జీవో పేరుతో సామాన్య ప్రజలపై భారం మోపేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఇంటి స్థలాల రెగ్యులరైజేషన్ కోసం అప్లై చేసిన జవహర్ నగర్ ప్రజలకు 59 జీవో పేరుతో 2014లో స్థలం విలువకు భిన్నంగా ప్రస్తుతం ఉన్న విలువకు కూడా డబుల్ రేటు విలువతో లక్షల రూపాయల్లో డిమాండ్ నోటీసులు ఇవ్వడాన్ని. పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కమిషనర్ రామలింగంను 59 జీవో పై వివరణ కోరగా సదరు జీవో గురించి తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని అది తమ పరిధిలో లేని అంశమని పైస్థాయి లో తెలుసుకోవాలని అన్నారు.

అలాగే బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. విపరీతంగా కాలుష్యం వెదజల్లుతూ, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ ఎలాంటి అనుమతులు లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా బాలాజీనగర్ ప్రధాన రహదారి గుండా వెళతూ ప్రమాదకరంగా మారిన జీహెచ్ఎంసీ చెత్త డంపింగ్ లారీలు రాకుండా ఆపాలని కోరుతూ కమిషనర్ రామలింగంను కలిసి కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు.సమస్యపై సానుకూలంగా స్పందించిన కమిషనర్.. ప్రధాన రహదారుల గుండా చెత్త డంపింగ్ లారీలు రాకుండా రాంకీ సంస్థకు నోటీసులు ఇస్తామని చెప్పారు.

కార్పొరేషన్ పరిధిలో గత కొన్ని రోజులుగా తైయి బజార్ పేరుతో చిరు వ్యాపారుల నుంచి వ్యాపార సంబంధిత ఎగుమతి, దిగుమతి వాహనదారుల నుంచి నిబంధనకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని కమిషనర్‌కు కంప్లైంట్ చేయడం జరిగిందని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలోజవహర్ నగర్ లోని బీజేపీ వివిధ మోర్చాలలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు కలిగిన నాయకులు కమల్, మహేశ్వరి గౌడ్, రామ్ నాయక్, వేపుల సన్నీ, రాఘవేంద్ర చారి, లక్ష్మి రెడ్డి, స్వర్ణలత, ఖైరున్నీస, బొమ్మ యాదగిరి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

లూయిస్ బ్రెయిలీ 214వ ఉత్సవాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ వారు సోమవారం లూయిస్ బ్రెయిలీ 214వ ఉత్సవాలను అధ్యక్షులు కే మల్లేష్, కార్యదర్శి బి రాఘవేందర్‌రెడ్డి, హరీష్, అనిల్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్ పోట్టీ శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ కళామందిర్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, ఓయూ ఆచార్య ఖాసీం, హైకోర్టు న్యాయవాది గోపికృష్ణ, ట్రెస్మా అధ్యక్షులు రవీందర్ తదితరులు హాజరయ్యారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ... అంధ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చే అదనంగా 4 ప్రత్యేక సెలవులు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తానని



తెలిపారు. ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ.. అంధ ఉపాధ్యాయులకు 11వ పీఆర్సీలో రావాల్సిన కన్వీనియన్స్ రీడర్ అలవెన్సు ఇప్పిస్తామని, బయోమెట్రిక్ హాజరు మినహాయింపు ఇప్పించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. ట్రెస్మా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖలోని అంధులకు సర్వే పరీక్ష నుంచి మినహాయింపు ఇప్పిస్తామని తెలిపారు. న్యాయవాది గోపికృష్ణ మాట్లాడుతూ.. అంధులకు ఎల్లవేళలా సహాయ సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 500లకు పైగా అంధ ఉద్యోగులు పాల్గొన్నారు.

సర్పంచ్, ఉప సర్పంచ్‌లపై చర్యలు తీసుకోండి

- జిల్లా అదనపు కలెక్టర్‌కు పిర్యాదు చేసిన బండారు శ్రీనివాస్ రెడ్డి , పవన్ గౌడ్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన కీసర సర్పంచ్ , ఉప సర్పంచ్‌లపై డి.ఎల్.పీ.వో ఇచ్చిన నివేదిక ఆధారంగా చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని బీజేపీ కీసర గ్రామ శాఖ అద్యక్షులు బండారు శ్రీనివాస్ రెడ్డి , బీజేవైఎం కీసర మండల అధ్యక్షుడు పవన్ గౌడ్‌లు జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యకు సోమవారం పిర్యాదు చేశారు. ఈ మేరకు అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో ప్రముఖ కీసర గుట్ట సాక్షిగా జరిగిన ఓ కార్యక్రమంలో అసలు రికార్డులో చూపినట్టు, ఫ్లెక్సీలే ఏర్పాటు చేయకుండా ఏర్పాటు చేసినట్టు, వాటి పేరుతో అడ్డగోలుగా లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని, దీనిని డి.ఎల్.పి.వో విచారణలో తేల్చారని శ్రీనివాస్ రెడ్డి పేర్కొంటూ... పంచాయతీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా కోరితే అధికారులు ఇచ్చిన వివరాలపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగా, ఆ ఫిర్యాదు పై డిఎల్పీఓ స్వయంగా క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, రూ,2,17,600 నిధులు దుర్వినియోగం జరిగినట్టు ధృవీకరణ పత్రం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ నివేదిక ఆధారంగా వెంటనే సర్పంచ్, ఉప సర్పంచ్ లపై చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్‌ను కోరారు.



మధురం ఘంటసాల సినీ గీత విభావరి

నవతెలంగాణ-కల్చరల్

ఘంటసాల శత జయంతిని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక సంస్థలు పలు వేదికలపై సంగీత విభావరి నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలోనే జీ. పీ.ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నిర్వహణలో శ్రీత్యాగరాయ గాన సభలోని లలిత కళా వేదికపై ఘంటసాల సినీ విభావరి జరిగింది. శ్రీనివాస నాయుడు, బాపిరాజు, నాగమణి, వేణుగోపాల్, రామకృష్ణ, గిరిజ, సుధ, కామేశ్వరి తదితరులు పలు పాటలను మధురంగా ఆలపించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు త్రినాధ రావు, కళా పోషకుడు రఘువీర గౌడ్ పాల్గొని గాయకులను సత్కరించారు

నర్తకీమణులకు అభినందన సత్కారం

నవతెలంగాణ-కల్చరల్

రాబోయే సంక్రాంతిని పురస్కరించుకొని వై.ఎస్ ఆర్.చారిటబుల్ ట్రస్ట్, శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ నిర్వ్యహణలో ఆలయ ప్రాంగణంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శన జరిగిం ది. ఎస్.ఎల్.బి నృత్య అకాడమీ నుంచి ఉష రాణి,ప్రీతి, గుంగ్రు అకాడమీ నుంచి ప్రియ, జానపద నృత్య కళాకారిణి సంధ్యలు నాట్య అం శాలు ప్రదర్శించారు. సంస్థ చైర్మెన్ వై.ఎస్. ఆర్.మూర్తి వీరికి డాన్సర్ ఆఫ్ ఏక్సిలెన్సీ బిరు దుతొ, బాల గాయని హరిణిని సత్కరిం చారు. కోవిడ్ సమయంలో సేవలు అందించిన శేషగిరి రావుకు ఇదే వేదిక పైమానవతా వాది బిరుదును ఎస్.బి.ఐ. విశ్రాంత అధికారి సాలూరి



ప్రసాద రావు బహుకరించారు. గాయని కామే శ్వరి, న్యాయవాది రాజేశ్వరి, సత్య ప్రకాష్, సుబ్రహ్మ ణ్యం ఓ.ఎస్ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు